నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 12, జులై 2024 | 16 పేజీలు


## మొక్కలు నాటడాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలి

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



2లో...

నల్లగొండ అర్బన్, జులై 11, ప్రభాత వార్త : మొక్కలు నాటడాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన నల్గొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కాలుష్యాన్ని అరికట్టడంతో పాటు, వర్షాలు అధికంగా కురిసేందుకు మొక్కలు దోహదం చేస్తాయని, అడవులు ఎక్కువగా ఉన్నచోటనే వర్షాలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని అన్నారు.

- వందల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సర్వేయర్ల కొరత
- ముందుకు సాగని సర్వే పనులు
- ఖాళీ పోస్టుల భర్తీ చేయాలని రైతుల డిమాండ్



2 లో..

# సర్వేయర్ల సమస్య తీరేదెప్పుడో..!

ప్రభాతవార్త, సూర్యాపేట: భూములకు ధరలు పెరగడంతో భూ వివాదాలు నిత్య కృత్యమయ్యాయి. వివాదాల సమస్య తహసిల్దార్, పోలీస్ స్టేషన్ వరకు చేరుతున్నాయి. పరిష్కారానికి నోచుకోకపోవడంతో తగాదాలు చోటు చేసుకుంటున్నాయి. భూములను సర్వే చేయించుకొని హద్దులను ఏర్పాటు చేసుకోవాలని రైతులు ఆశిస్తున్నప్పటికీ సర్వేయర్ల కొరత సమస్యగా మారింది. భూ కొలతలు చేపట్టేందుకు నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది.



2 లో..

# సొంతింటి కల నెరవేరేదెన్నడో

నల్లగొండ అర్బన్, జులై 11, ప్రభాతవార్త : పేదల సొంతింటి కల నెరవేర్చాలనే ప్రభుత్వ ఆశయం అధికారుల నిర్లక్ష్యం ప్రజా ప్రతినిధు పట్టింపులేమితో ఏళ్లు గడుస్తున్నా నెరవేరడం లేదు. ఇల్లులేని నిరుపేదలు తమ సొంతింటి కల సాకారం కోసం నిరీక్షిస్తున్నారు. ఎప్పుడు నెరవేరుతుందోనని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు అరచేతిలో స్వర్గం చూపుతూ.. గృహాలు మంజూరు చేస్తామని హామీలిస్తూ... అధికారంలోకి వచ్చాక ముఖ్యం చాటేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

- జిల్లాలో పలు చోట్ల నిర్మాణాలు
- పూర్తయినా పేదలకు కేటాయించని ప్రభుత్వం
- డబుల్ బెడ్ రూమ్ కోసం ఎన్నాళ్ల నిరీక్షణ...?
- బేస్ మెంట్, పిల్లర్లు, స్లాబ్ లెవల్‌లో మరికొన్ని
- గూడు కోసం కాంగ్రెస్ సర్కార్‌పై పేదల ఆశలు
- వసతులు కల్పించి ఇవ్వాలని లబ్దిదారుల వేడుకలు

### కలెక్టర్ సి. నారాయణరెడ్డి

# అధిక జనాభా వల్ల పేదరికం, నిరక్షరాస్యత పెరుగుతయి

నల్లగొండ అర్బన్, జులై 11, ప్రభాతవార్త : అధిక జనాభా వల్ల కలిగే అనర్థాలపై ప్రజలోల పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోనని క్లాక్ టవర్ చౌరస్తా వద్ద నుండి డిఎంహెచ్ఓ కార్యలయం వరకు ఏర్పాటు చేసిన ర్యాలీని ఆయన జండా ఊపి ప్రారంభించారు.



2లో...

# ప్రత్యేకాధికారుల చేతులోకి వెళ్ళిన పాలన

- పక్కదారి పడుతున్న ప్రజాసమస్యలు
- పొంచి ఉన్న అంటువ్యాధులు
- మాతృసంస్థ కుర్చీలను వదలని స్పెషల్ ఆఫీసర్‌లు
- గాడి తప్పుతున్న పరిపాలన వ్యవస్థ

భువనగిరి, ప్రభాతవార్త : ప్రజాప్రతినిధుల పాలన ముగియడంతో ప్రత్యేక అధికారుల చేతిలోకి ప్రజా పాలన వెళ్ళింది. ఐదుమాసాలు గడిచిపోతున్న గ్రామపంచాయతీల్లో నియమించబడ్డ కొంతమంది ప్రత్యేక అధికారులు గ్రామాల వైపు కన్నెత్తి చూసిన పాపాన కనిపించడం లేదు. ఫలితంగా గ్రామాల్లో ప్రజా సమస్యలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి.



2 లో..

# సొంతింటి కల నెరవేరేదెన్నడో

**మొదటి పేజి తరువాయి...**

తమకు అంతా మేలు జరుగుతుందని భావిస్తున్న ప్రజలకు నిరాశే మిగులుతోంది ఉమ్మడి రాష్ట్రంలో పాలన వల్ల నష్టం జరిగిందని యావత్ ప్రజానికం కొట్లాడి తెలంగాణ సాధించుకుంటే సొంత రాష్ట్రంలో కూడా అదే తంతు కొనసాగుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2014 జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో బిఆర్ఎస్ సర్కార్ అధికారంలోకి రాగానే ఇళ్లులేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లవారి కలను సాకరం చేస్తామని పథకాన్ని రూపొందించారు. ప్రభుత్వ స్థలంలో ఒకే చోట డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి, ఏ ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ 9వ తేదీన 2015లో నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. నల్లగొండ జిల్లాకు అసెంబ్లీ నియోకజకవర్గాలకు మొదటి విడతలో 400 చొప్పున 2,065 డబుల్ బెడ్రూములు, జిల్లాలో ఏప్రిల్ 22వ తేదీన 2017 జిల్లాలో రెండవ విడత అసెంబ్లీ నియోజకవర్గమునకు 1000 చొప్పున మొత్తం 6000 రెండు పడక గదులను కేటాయించారు. నల్లగొండ జిల్లాలోని దేవరకొండ నియోజకవర్గంలో మొదటి రెండో విడతలో కలిసి 1050 మంజురైనాయి. మిర్యాలగూడ నియోజకవర్గంలో 1000 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజురైనాయి. మునుగోడు నియోజకవర్గానికి 850 ఇండ్లు మంజూరు, నాగార్జున సాగర్, నల్లగొండ నియోజకవర్గాలకు 1000 చొప్పున డబల్ బెడ్‌రూమ్ నుండి మంజురయ్యాయి. తుంగతుర్తికి 140 ఇండ్లు మంజురయ్యాయి. జిల్లాలోని మొత్తం ఏడు నియోజకవర్గాలలో 6090 డబుల్ బెడ్‌రూమ్‌లు మంజురయ్యాయి. మొత్తం 7697 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు కాగా 7213 ఇండ్లకు టెండర్లు పిలిచారు. 3748 ఇండ్లకు టెండర్లను ఆహ్వానించింది. 3518 ఇండ్లు ప్రారంభమయ్యాయి. 206 ఇండ్లు బేస్‌మెంట్ స్థాయిలో గలవు. 331 పిల్లర్లు పై కప్పు స్థాయి వరకు ఉన్నాయి. 331 ఇండ్లు గోడలు నిర్మించబడినది. 2650 జిల్లా వ్యాప్తంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి అయ్యాయి. కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం, కేటాయించిన నిధులు సరిపడక నిర్మాణాలు చేయలేమని చేతులెత్తయడంతో అక్కడక్కడ పనులు నిలిచిపోయాయి. దీంతో కొన్ని ఇళ్ల నిర్మాణాలు పూర్తికాగా, మరికొన్ని వివిధ దశల్లో నిలిచిపోయాయి. దీంతో కొన్ని ఇళ్ల నిర్మాణాలు పూర్తికాగా, మరికొన్ని వివిధ దశల్లో నిలిచిపోయాయి. మొత్తంగా కొన్ని నియోజకవర్గాల్లో రెండేళ్ల క్రితమే పూర్తికాగా, అర్హులైన పేద కుటుంబాలకు పంపిణీ చేయడంలో తీవ్ర జాప్యమవుతోంది. కొత్తగా నిర్మించిన కొన్ని ఇళ్లల్లో కిటికీలు, వాటర్ పైపులు, విద్యుత్తు స్విచ్ బోర్డులను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేస్తున్నారు. కొంతమంది ఆకతాయులు కిటికీల అద్దలను ధ్వంసం చేస్తున్నారు. ఆ ఇళ్ల సముదాయం రాత్రిపూట అసాంఘీక కార్యక్రమాలకు అడ్డాగా మారాయి. పంపిణీకి సిద్ధంగా ఉన్న ఇళ్లను ఏడాదిన్నర క్రితమే అర్హులకు పంపిణీ చేస్తే. పేద కుటుంబాలకు ఇంటి అద్దెలు చెల్లించే భారం తగ్గేదని పలువురు లబ్ధిదారులు వాపోతున్నారు. జిల్లాలో దేవరకొండ నియోజకవర్గంలో, నకిరేకల్ నియోజకవర్గంలో కొన్ని ప్రాంతాలలో డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

**డబుల్ ఇళ్లవద్ద వసతులు కరువు ...**డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలు పూర్తయిన లబ్దిదారులకు జిల్లాలో ఎక్కడ ఇవ్వలేదు. కానీ డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాలు పూర్తయిన కొన్ని ప్రాంతాలలో వసతులు మరిచారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో 523 ఇళ్లు మంజూరుకాగా, అందులో మొదటి దశలో ప్రారంభించిన అన్ని ఇళ్లు పూర్తయ్యాయి. మిగతా ప్రాంతాలలో ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణాలు నిలిచిపోయాయి. నిర్మాణాలు పూర్తయిన ప్రాంతాలలో అంతర్గత రోడ్లు లేక వర్షం వస్తే బురదమయంగా మారుతున్నాయి. కొన్ని ప్రాంతాలలో శిథిలావస్థలు చేరాయి. చాలా ప్రాంతాలలో మిషన్ భగీరథ నల్లా కలెక్షన్లు ఇవ్వలేదు. ఇక వీధి దీపాలు ఏర్పాటు చేయకపోవడంతో రాత్రి అయిందంటే ఆ ప్రాంతంలో అంధకారంగా మారే ప్రమాదం ఉంది.

**కాంగ్రెస్ సర్కార్‌పైన పేదల కోటి ఆశలు...ఇళ్లు** లేని నిరుపేదలంతా కాంగ్రెస్ ప్రభుత్వంపై కోటి ఆశలు పెట్టుకున్నారు. గత బీఆర్ ఎస్ పదేళ్ల కాలంలో జిల్లా వ్యాప్తంగా 6090 మంది ఇళ్లను మారతమే లబ్ధిదారులకు కేటాయించడంతో ఇళ్లు లేని నిరుపేదలు సొంతింటి కల నెరవేరలేదు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని చేర్చింది. తాము అధికారంలోకి వస్తే సొంత స్థలం ఉన్న వారికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు ఇస్తామని ప్రకటించారు. పార్లమెంట్ ఎన్నికల ముందు భద్రాచలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి సంవత్సరానికి 3500 ఇళ్లు కేటాయించారు. వాటిపైనే ఇళ్లు లేని నిరుపేదలు ఆశలు పెట్టుకున్నారు.

**నిర్మాణాలు పూర్తయిన కేటాయింపులేవి?**

జిల్లాలోని వివిధ మండలాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మాణాలు పూర్తయినప్పటికి అవి పేదలకు కేటాయించకపోవడంతో అవి నిరుపయోగంగా మారి అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి. దేవరకొండ, నాగార్జున సాగర్, మిర్యాలగూడ, నకిరేకల్, మునుగోడులో పునాదులు, స్లాబ్, పిల్లర్ల దశలో నిర్మాణాలు నిలిచిపోయాయి. దేవరకొండ మండల కేంద్రంలో ఇళ్లు నిర్మాణాలు పూర్తయినప్పటికి వాటికి కేటాయించకపోవడంతో అలంకార ప్రాయంగా మిగిలిపోయాయి. నల్లగండ మున్సిపల్ కేంద్రంలో సైతం 523 ఇళ్లు నిర్మించినప్పటికి అవి కూడ ఎవరికి ఇవ్వలేదు. ఇలా అక్కడక్కడ నిర్మాణాలు పూర్తయినప్పటికి అవి పేదలకు కేటాయించకపోవడంతో నిరుపయోగంగా మారి పేదలకూంతింటి కల అందని ద్రాక్షలా మారింది.

మొదలైన వసూళ్ల లొల్లి... ఇళ్ల పంపిణీ విషయంలో గతంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ నేతలు, ప్రస్తుత అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు కొందరు గత ప్రభుత్వ హయాంలో వసూలు చేసిన పైసల లొల్లి నడుస్తుంది. ఈ క్రమంలోనే ఎవరైనా ఇళ్లకోసం డబ్బులు ఇస్తే... వారి నుంచి తిరిగి వసూలు చేసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో అనర్హులకు ఇళ్లు ఇవ్వడం కుదరదని ప్రస్తుత అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు తేల్చి చెబుతున్నారు. అయితే గతంలో అధికారంలో ఉన్న కొంత మంది నాయకులకు చెల్లించిన డబ్బులు తిరిగి ఇవ్వాలని ఎవరైనా లబ్దిదారులు అడిగితే.. మీ పేరు మొదటి జాబితాలో ఉంది కదా.. అని చెప్పి పంపిస్తున్నారు. ఈక్రమంలోనే కొందరు వసూలు చేసిన డబ్బులు లబ్దిదారులకు కొంత మేర తిరిగి ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో రెండు పార్టీల నేతల మధ్య వసూళ్ల లొల్లి మొదలు కావడంతో అసలైన లబ్ధిదారులు మాత్రం అయోమయానికి గురవుతూన్నరు.

మౌళిక వసతులు కల్పించాలి... గోలి జానకి నల్లగొండ హౌసింగ్ బోర్డ్ కాలనీ నల్లగొండ జిల్లాలోని, జిల్లా కేంద్రం శివార్లలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లవద్ద మౌళిక వసతులు లేవు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో లాటరీ పద్దతిలో తనకు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు వచ్చింది. ప్రభుత్వం ఇంతవరకు తమకు కేటాయించలేదు. అంతర్గత రోడ్లు లేక వర్షం వస్తే వీధులన్ని బురమయంగా మారుతున్నాయి. వీధి దీపాలు లేక అంధకారంలో మగ్గుతున్నాయి. మిషన్ భగీరథ నీటిని సరఫరా లేదు. అంతర్గత రోడ్లు నిర్మించి వీధి దీపాలు ఏర్పాటు చేసి, తాగునీటి సమస్యను పరిష్కరించాలి.

**అర్హులైన నిరుపేదలకు ఇళ్లు కేటాయించాలి... నెల్లికంటి సత్యం సిపిఐ జిల్లా కార్యదర్శి**

నల్లగొండ జిల్లాలోని, నల్లగొండ పట్టణంలోని కలెక్టరేట్ సమీపంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అర్హులసన నిరుపేదలకు కేటాయించాలి. రాష్ట్ర రోడ్డు భవనాలు సినీపోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి డబుల్ బెడ్ రూమ్‌ఇండ్ల పంపిణీకి అసపూర్తిగా మిగిలిన ఇండ్లకు చొరవ చూపాలి. ఇళ్ల నిర్మాణాలు పూర్తయి అనేక నెలలు గడుస్తున్నప్పటికి ఎన్నికల కోడ్ అడ్డు రావడంతో వాటిని కేటాయించకుండా నిలిపివేశారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ముగియడంతో అర్హులైన పేదలను గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించి వారి సొంతింటి కలను నెరవేర్చాలి.

## మొక్కలు నాటడాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలి

**మొదటి పేజి తరువాయి...**

వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన నల్గొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటిరెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కాలుష్యాన్ని అరికట్టడంతో పాటు, వర్షాలు అధికంగా కురిసేందుకు మొక్కలు దోహదం చేస్తాయని, అడవులు ఎక్కువగా ఉన్నచోటనే వర్షాలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని అన్నారు. అందువట్ల ప్రతిఒక్కరు మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలని కోరారు. కాలుష్యం వల్ల కలిగే పరిణామాలు, ఇటీవల కరోనా ఉదంతం ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారు. మొక్కలు నాటే బాధ్యత ఒక్క ప్రభుత్వానిది మాత్రమే కాదని, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ మొక్కలు నాటాలని కోరారు. ప్రత్యేకించి రాజకీయ నాయకులు పార్టీలకతీతంగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని చెప్పారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లాలో ఈ సంవత్సరం 66 లక్షల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని మొక్కలు నాటడంతో పాటు నాటిన ప్రతి మొక్క సంరక్షించేలా చర్యలు తీసుకుంటున్నామని, మొక్కలు నాటే కార్యక్రమం మన భవిష్యత్తుకు సంబంధించిందని, ఎక్కడ ఖాళీ స్థలం ఉన్న, ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా అన్ని స్థలాలలో అలాగే రహదారులకు ఇరువైపులా అన్ని చోట్ల మొక్కలు నాటాలని కోరారు. అంతకుముందు మంత్రి విద్యార్థులు ఉపాధ్యాయులతో ముఖాముఖి మాట్లాడారు. పదవ తరగతిలో గత సంవత్సరం ఎంత మంది పాస్ అయ్యారని అడిగి తెలుసుకున్నారు. 16 మందికి 14 మంది ఉత్తీర్ణులయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తెలపగా పదవ తరగతిలో ఏ ఒక్కరు ఫెయిల్ కాకూడదని, తప్పనిసరిగా 9.5 పైనే గ్రేడ్ రావాలని, ఇందుకు గాను ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎక్స్ట్రా క్లాసులు తీసుకోవాలని చెప్పారు. పదో తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ఏం కావాలనుకుంటున్నారని అడిగారు. తనతోపాటు జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలలోనే చదివి జిల్లా కలెక్టర్‌గా, మంత్రిగా అయ్యామని విద్యార్థులు చదువుపైన దృష్టి సారించాలని, ఇప్పటినుండే జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశంచుకొని ఆ లక్ష్య సాధనకు కృషి చేయాలని తెలిపారు. పాఠశాలకు అవసరమైన డ్యూయల్ డస్కును మూడు నాలుగు రోజుల్లో ప్రంపిచడం జరుగుతుందని, అదేవిధంగా పాఠశాలకు తాగునీటి కోసం వాటర్ ట్యాంకు కపోరగా తక్షణమే మంజూరు చేశారు. నాలుగు టాయిలెట్లను, ముగ్గురు స్కావెంజర్లను తక్షణమే ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి డిజిటల్ బోర్డుపై తరగతులను పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా ఆయా పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు, ఇతర వివరాలను తక్షణమే సమర్పించాలని డిఈఓను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి వనమహోత్సవం జిల్లా లక్ష్యాలను మీడియాకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖ్, డి.ఆర్.డి.ఓ. నాగిరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, మిషన్ భగీరథ ఎస్ ఈ వెంకేటశ్వర్లు, పంచాయితీరాజ్ ఈఈ జూహయ్య, ఆర్డీవో రవి, డిఎస్పీ శివరామిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మాజీ జెడ్పిటిసి పాశం రామ్‌రెడ్డి మజీసర్పంచ్ రమేష్, మజాఈ ఎంపీటీసీ పల్లి ఎల్లయ్య, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

## ప్రత్యేకాధికారుల చేతులోకి వెళ్ళిన పాలన

**మొదటి పేజి తరువాయి...**

గత 15 రోజులుగా అంటువ్యాధులు గ్రామాల్లో ప్రబలుతుండడంతో అప్రమత్తం కావాల్సిన అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో వెళ్ళి గ్రామపంచాయతీలకు కేటాయించబడిన ప్రత్యేకాధికారులు, గ్రామస్థాయి సిబ్బందితో ఒక ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇదిలా ఉండగా .. ధరణి సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో గ్రామపంచాయతీలకు ప్రత్యేక అదికారులుగా ఉండడంతో తహసిల్దార్ కార్యాలయం నుంచి బయటకు వెళ్ళలేని దుస్థితి నెలకొంది. దీనికి తోడు కొంతమంది తహసిల్దార్‌లకు పక్క మండలంలోని అదనపు బాధ్యతలు అప్పగించడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మరికొన్ని శాఖలలో పనిచేసే ప్రత్యేకాధికారులు గ్రామాలను కేటాయించిన నాటి నుంచి మొక్కుబడిగా గ్రామాలకు వెళ్తూ చుట్టపు చూపుగా తిరిగి పోతున్నారు. తాము పనిచేసే ఆఫీసులోనే కూర్చొని పంచాయతీ కార్యదర్శితో రికార్డులు తెచ్చుకుని సంతకాలు పెడుతున్నారే తప్ప గ్రామాల్లో నెలకొనే సమస్యలపై దృష్టి సారించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనేక గ్రామాల్లో గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాల చెల్లింపులు నిలిచిపోవడంతో మురికి కాలువలను,వీధులను శుభ్రం చేయడానికి తీవ్ర అనాసక్తి కనపరుస్తున్నారని తెలుస్తుంది. కొన్ని గ్రామపంచాయతీల్లో మురికి కాలువలలో చెత్తా, చెదారం పేరుకుపోయి మురికి నీరు నిలువ ఉండడంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. ఫలితంగా అంటువ్యాధులు ప్రబలే ప్రమాదాలు కనిపిస్తున్నాయి. ఒక్కొక్క ప్రత్యేకాధికారికి రెండేసి గ్రామపంచాయతీల బాధ్యతలను నిర్వహించాల్సిన పరిస్థితులు నెలకొనడంతో గ్రామాల్లోని పరిపాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారవుతుంది. కనీసం గ్రామాల్లో ఫెయిల్ అయిన వీధి దీపాల స్థానాల్లో కొత్త బలుబులను అమర్చడానికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోలేకపోతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలు ఉండగా కేవలం 186 మంది ప్రత్యేకాధికారులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. చిన్న గ్రామపంచాయతీలకు ఇండేసి కలిసి ఒక ప్రత్యేకాధికారిని, మేజర్ గ్రామపంచాయతీలకు ఒకరు చొప్పున గెజిటెడ్ అధికారులను నియమించారు. ఇప్పటికైనా క్షేత్రస్థాయిలోని ప్రత్యేకాధికారులు గ్రామాల్లో పర్యటించి గ్రామాల్లో నెలకొన్న మౌళిక సమస్యలపై దృష్టి సారించి గ్రామస్థాయిలో సిబ్బందిచే ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రజాసమస్యలను ఏ మేరకు పరిష్కార మార్గం చూపుతారే వేచి చూడాల్సిందే.

## అధిక జనాభా వల్ల పేదరికం, నిరక్షరాస్యత పెరుగుతయి

**మొదటి పేజి తరువాయి...**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ అధిక జనాభా వల్ల పేదరికం. నిరక్షరాస్యత, వనరుల లేమీ వంటివి ఏర్పడతామని అన్నారు. సహజ వనరులు స్థిరంగా ఉంటాయని, ఉన్న వాటిని తక్కువ జనాభాతో సరైన విధంగా వినియోగించుకోవచ్చని, ఒకవేళ జనాభా ఎక్కువైనట్లయితే వనరులు సరిపోక పేదరికం, నిరక్షరాస్యత వంటివి పెరిగిపోతాయన్నారు. అదే సమయంలో మానుని జీవితంలో అన్ని విషయాలలో నాణ్యత అనేది తగ్గిపోతుందని చెప్పారు. అలా కాకుండా జనాభాను నియంత్రిస్తే నిరుద్యోగం, పేదరికం వంటికి ఉండవని తెలిపారు. ప్రస్తుతం దేశంలో చాలావరకు ఒకరు, ఇద్దరు పిల్లలతోనే సరిపెట్టుకుంటున్నారని, అందరూ కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటిస్తున్నప్పటికీ, ఈ విషయాన్ని ఇంకా మారుమూల ప్రాంతాలకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు. కుటుంబ నియంత్రణలో అనేక అధునాతన పద్దతులు వచ్చాయని, వీటివ తక్కువ రిస్క్ ఉంటుందని చెప్పారు. తక్కువ జనాభాతో భవిష్యత్తు తరాల జీవితం బాగుంటుందని అన్నారు. జనాభా వల్ల కలిగే అనర్థాలను అందరికి తెలియజేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, డిఎల్ఓ హరికృష్ణ, డిఐఓ పద్మ, ఎంసిహెచ్ ప్రోగ్రాం అధికారి అరుంధతి, పిఓడిటి గీతావాణి, అర్బన్ హెల్త్ సెంటర్ సిబ్బంది, నర్సింగ్ సింబ్బంది, విధ్యార్థులు తదితరలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సర్వేయర్ల సమస్య తీరేదెన్నడో

**మొదటి పేజి తరువాయి...**

సర్వేయకర్ల కోసం ఎదురుచూస్తున్నాము. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సర్వేయకర్ల కొరత కొట్టొచ్చినట్లుగా కనిపిస్తుంది. భూ సర్వే అంటే అవస్థలు తప్పడం లేదు. భూములలో వచ్చే తేడాలను, తగాదాలను పరిష్కరించాలంటే భూ సర్వే తప్పనిసరి అయింది. ప్రభుత్వ సర్వేయర్లు అందుబాటులో లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో రైతులు ప్రైవేట్ సర్వేయర్లను ఆశ్రయిస్తున్నారు. ప్రైవేటు సర్వేయర్లు చేసే సర్వేకు అధికారికంగా పరిగణలోకి తీసుకోరు. రైతులంతా ప్రైవేటు సర్వేయకర్లు చేసిన సర్వేను అంగీకరిస్తే సమస్య ఉండదు. లేని పక్షంలో తిరిగి ప్రభుత్వ సర్వేయర్‌ను ఆశ్రయించక తప్పదు. ప్రభుత్వము నిర్ణయించిన ప్రకారము ఎకరానికి కొంత మొత్తంలో చాలానా చెల్లించి తహసిల్దార్ కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుంది. తర్వాత ప్రభుత్వ సర్వేయర్ వచ్చి సర్వే నిర్వహిస్తారు. వారు జాప్యం చేస్తుండడంతో తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. రైతులు చేసుకున్న దరఖాస్తులు పెండింగ్‌లో ఉండేందుకు సర్వేయకర్ల కొరతే కారణం. నల్లగొండ జిల్లాలో 32 మండలాలు ఉండగా కేవలం ఇరవై ఒక్క మండలాలకు మాత్రమే సర్వేయర్లు ఉన్నారు. ఆరు మండలాలకు డిప్యూటీ సర్వేయకకర్లు ఉన్నారు. ఐదు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉన్నవారికి అదనపు బాధ్యతలను అప్పగించారు. ముఖ్యంగా యాసంగి పంట చేతికి రాగానే తిరిగి వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభించేంతవరకు గ్రామాల్లో సర్వే పనులు ముమ్మరంగా కొనసాగుతాయి. సూర్యాపేట జిల్లాలో 23 మండలాల్లో 16 మండలాలకు సర్వేయర్లు ఉన్నారు. ఏడు మండలాల్లో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉన్నవారికి అదన బాధ్యతలను అప్పగించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలకు 15 మండలాల్లో సర్వేయర్లు ఉన్నారు. ఒక పోస్టు ఖాళీగా ఉంది. ఈ క్రమలో సర్వేయర్లు లేకపోవడంతో సమస్యలు మీద వచ్చి పడుతున్నాయి. భూములను సర్వే చేసిన తర్వాత సర్వేయర్‌లు రిపోర్టు ఇస్తారు. భూముల వివరాలు, హద్దులు, విస్తీర్ణం, పట్టా భూమి అవునా కాదా, తదితర వివరాలను నివేదికలో పొందుపరిచి అందజేస్తారు. ప్రభుత్వ అభివృద్ధి పనులకు సంబంధించి సర్వేలు అధికమవడంతో రైతుల భూముల సర్వేల విషయంలో జాప్యం జరుగుతుంది. తహసిల్దార్ కార్యాలయాల్లో పెద్ద సంఖ్యలో సర్వేలకు సంబంధించి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఖాళీగా ఉన్న సర్వేయకర్ల పోస్టులను భర్తీ చేసి సర్వే సమస్యలను పరిష్కరించాలని పలువురు రైతులు కోరుతున్నారు. అధికారులు కూడా సర్వేయర్ల పోస్టుల భర్తీకి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపారు. నల్లగొండ జిల్లాలో 1108 దరఖాస్తులు, సూర్యాపేట జిల్లాలో 915 దరఖాస్తులు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 447 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఒకటొకటిగా పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

# హత్య కేసులో నిందితులలో ఒకరికి జీవిత ఖైదు...జరిమాన

–మరో ఇద్దరికి జైలు శిక్షతో పాటు జరిమానలు

–జిల్లా డిస్ట్రిక్ సెసన్స్ కోర్టు న్యాయమూర్తి

యం.నాగరాజు సంచలన తీర్పు వెల్లడి

**పెద్దఅడిశర్లపల్లి,జూలై11,ప్రభాతవార్త:**

ఒక వ్యక్తి హత్య కేసు నిందితులలో ఒకరికి జీవిత ఖైదు,మరో ఇద్దరికి జైలు శిక్ష,జరిమానలు విధిస్తూ జిల్లా న్యాయస్థానంలో గురువారం నాడు జిల్లా డిస్ట్రిక్ సెసన్స్ కోర్టు న్యాయమూర్తి యం.నాగరాజు తీర్పు వెల్లడించారు,ఇ ందుకు సంబందించిన గుడిపల్లి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి 2019 సంవత్సరంలో నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలం రాంపురం గ్రామపంచాయతిలోని పోగాకువారిగూడెంకు చెందిన గన్నెబోయిన బుచ్చయ్య తండ్రి ఎల్లయ్య,తన భార్య,అతని కుమారులు గన్నెబోయిన సైదులు, గన్నెబోయిన నాగరాజులు తమ ఇంటి ప్రక్కనే పాలివారైన గన్నెబోయిన బుచ్చయ్య తండ్రి రాములు కుటుంబీకులతో బుచ్చయ య్య, అతని బార్య,ఇద్దరు కుమారులు చిన్న గోడ విషయంలో గనె ్నబోయిన ఎల్లమ్మ,గన్నెబోయిన మల్లమ్మలు గొడవ పెట్టుకున్ని దాడిచేసి విచక్షణ రహితంగా గోడ్డళ్లుతో,ఇనుప రాడ్లతో గన్నెబోయిన బుచ్చయ్య తండ్రి రాములు తలపైన కొట్టడంతో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది,మృతున్ని కుమారుడు గన్నెబోయిన ఆంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పరిశోధన చేసి నిందితులను అరెస్టు చేసి రిమాండ్ తరలించగా అట్టి కేసు కోర్టులో ట్రయల్ నడిచి గురువారం జిల్లా న్యాయమూర్తి నిందితులైన గన్నెబోయిన బుచ్చయ్య తండ్రి ఎల్లయ్యకు జివిత ఖైదుతో పాటు 1500 రూపాయలు జరిమాన,గన్నెబోయిన సైదులుకు 5సం,జైలుశిక్షతో పాటు 1000 రూపాయలు జరిమాన,గన్నెబోయిన నాగరాజుకు రెండు సంవత్సరాలు జైలుశిక్షతో పాటు,500 రూపాయలు జరిమానలను విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెల్లడించినట్లు వారు తెలిపారు, అప్పట్లో విచారణ అధికారులు ఎస్ఐ గుత్తా వెంకట్‌రెడ్డి,శ్రీకాంత్‌రెడ్డి,సీఐ పరుశురాం, కేసు నమోదు చేపట్టి దర్యాప్తు నివేధికను న్యాయస్థానానికి సమర్పించారు,ఇట్టి కేసు ట్రయల్ సాక్షులను మంచిగా బ్రీఫ్ చేసి నిందితులకు శిక్ష పడేటట్లుగా గుడిపల్లి ఎస్ఐ డి.నర్సింహులు,కొ ండమల్లేపల్లి సీఐ ధనంజయ్యగౌడ్, కోర్టు కానిస్టేబుల్ నరేందర్,నాగేష్,మల్లికార్జులను జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవర్,దేవరకొండ డీఎస్పీ గిరిబాబులు వారి అభినందించారు, చిన్న చిన్న విషయాలలో క్షణికావేవశానికి లోనై ఇతరుల మరణానికి కారకులై తమ భవిష్యతు ్తను జైలు పాలు చేసుకోకుండా సమస్యలను సామరస్యంతో పరిష్కరించుకోవాల్సిందిగా జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవర్ ప్రజలను కోరనైనది.

# ఆలయంలో ఉన్న గణపతి విగ్రహాన్ని తీసి బయటపెట్టిన గుర్తుతెలియని దుండగులు

–విగ్రహం క్రింద తవ్వకాలు చేసినట్లు గ్రామస్తులు వెల్లడి

**పెద్దఅడిశర్లపల్లి,జూలై11,ప్రభాతవార్త:**

నల్లగొండ జిల్లా ఉమ్మడి పెద్దఅడిశర్లపల్లి మండలంలోని మాదాపురం గ్రామశివార్లులోని వాగు వద్ద పురావత కాలం నాటి గణపతి దేవాలయంలో ఉన్న గణపతి విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు బయటకు తీసి తవ్వకాలు చేసిన సంఘటన మండలంలో గురువారం నాడు చోటు చేసుకుంది, గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం మదాపురం గ్రామ శివార్లులో పురాతన కాలంలో గణపతి దేవాలయన్ని నిర్మించినట్లు వారు తెలిపారు, పురాతన కాలం నాటి విగ్రహం క్రింద ఎమైన నిధి నిక్షేపాకాలు ఉంటాయని గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలో ఉన్న విగ్రహాన్ని తీసి బయట పెట్టినట్టి తవ్వకాలు చేసినట్లు గ్రామస్తులు వెల్లిడించారు,వెంటనే గ్రామస్తులు పోలీసులకు సమాచారం తెలిపిన వెంటనే పోలీసులు ఘటన స్థలాన్నికి





చేరుకొని పరిశీలించినట్లు గ్రామస్తులు తెలిపారు,ఈ విషయంపై గుడిపల్లి ఎస్ఐను వివరణ కోరాగా ఎప్పటీ వరకు నా నోటీసుకు రాలేదని ఆయన తెలిపారు.

# విద్యార్థులు సినిమా హీరోలను కాదు.. దేశ నాయకులను అదర్శంగా తీసుకోవాలి

జేడీ లక్ష్మినారాయణ



**హాలియా, ప్రభాతవార్త, జులై ll:** విద్యార్థిని విద్యార్థులు సినిమా హీరోలను కాదు.. దేశ నాయకులను అదర్శగా తీసుకొని వారి భవిష్యత్‌ను ఉత్తమంగా తీర్చుదిద్దుకోవాలని అప్పుడే తల్లి తండ్రులకు సమాజానికి సార్థకత ఏర్పడుతుందని సీబీఐ మాజీ జేడీ లక్ష్మినారాయణ అన్నారు. గురువారం అనుముల మండలం పంగవానికుంటతండాలో జేడీ పౌండేషన్, ఫ్రేండ్స్ యూత్ సొసైటీ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రంధాలయాన్ని అయన ప్రారంభించారు. ఈసందర్భంగా శుభం పంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన



విద్యార్థులకు మోటీవేషినల్ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ మీ ఇంటి కోసం, మీ ఊరి కోసం, మీ రాష్ట్రం కోసం, మన దేశం కోసం పని చేసే ఒక బాధ్యత కలిగిన పౌరులుగా మార్చాలనే ఉద్దేశంతో గ్రంధాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశ నాయకుల జీవిత చరిత్రలు చదివినట్లైయితే కొత్త విషయాలు తెలుస్తాయని క్రమ శిక్షణ , ఏకాగ్రతతోఎలాంటి విజయాలైన సాధించవచ్చునని అన్నారు. కార్యక్రమంలో మర్రి లక్ష్మణ్‌రెడ్డి, నెహ్రు యువ కేంద్ర జిల్లా అధికారి ప్రవీణ్‌సింగ్, మండల విద్యాధికారి బాలునాయక్, జేడీ పౌండేషన్ కన్వీనర్ కవిత, పర్యావరణ వేత్త సురేష్ గుప్తా, ఫ్రెండ్స్ యూత్ సొసైటీ పౌండర్ మెగావత్ కొండానాయక్, అధ్యక్షులు భరత్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణ, అంజి, సాయి, రమేష్, సురేష్, శ్రీను, కార్తీక్, నవీన్, కుమార్, శ్రీకాంత్, శివ, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గేట్ పరీక్షలో ర్యాంకు సాధించిన భావనను అభినందించిన ఎమ్మెల్యే

**హాలియా, ప్రభాతవార్త, జులై 11:**

గేట్ పరీక్షలో అల్ ఇండియా 130వ ర్యాంక్ సాధించిన హాలియా మున్సిపాలిటీకి చెందిన మిట్టపల్లి లవ్‌కుమార్ సరితల కుమార్తె మిట్టపల్లి భావనను నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి గురువారం ప్రత్యేకంగా అభినందించారు. ఈసందర్భంగా భావనను శాలువా లతో సన్మానించి అనంతరం మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో సత్తా చాటి ర్యాంకు లను సాధించడ సాధారణ విషయం కాదన అందకు ఎంతో పట్టుదల, శ్రద్ధ, అంతకు మించిన ప్రణాళిక కూడా ఉండాలని అప్పుడే ర్యాంకులు సాధించగలుగుతామన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ సలహాదారులు యడవల్లి నరేందర్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, టౌన్ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, వైస్ చైర్మన్ సలహాదారులు పిల్లి అంజనేయులు, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాసులు, ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# యువకుని హత్య కేసులో నిందితుల అరెస్ట్: రిమాండ్

–వివరాలు వెల్లడించిన డిఎస్‌పి రాజశేఖర్‌రాజు



**మిర్యాలగూడ, జూలై ll ప్రభాతవార్త** యువకుడిపై దాడి చేసి హతమార్చిన కేసులో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లుమిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు తెలిపారు. గురువారం రాత్రి స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన వస్కుల జనార్ధన్(34) ఈనెల 7న రాత్రి పెరుగు తీసుకునేందుకు స్థానిక ఉమేష్‌కిరణ్‌షాప్ వద్దకు వెళ్లగా అక్కడే ఉన్నటువంటి కుంచం విక్రమ్ ఓ వివాదంలో సతీష్ అనే వ్యక్తికి జనార్ధన్ సపోర్ట్ చేశాడని కక్ష పెంచుకున్న విక్రమ్ జనార్ధన్‌తో గొడవపడి తల్లిదండ్రులు కుంచం శ్రీనివాస్, ఎల్లమ్మ, సోదరుడు అజిత్‌లుఘటన స్థలానికి పిలిపించి కుటుంబ సభ్యులంతా కలిసి అతన్ని సీసి రోడ్డుపై పడేసి విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డారని చెప్పారు. దాడిలో తీవ్రంగాగాయపడిన జనార్ధన్ ఈనెల 9న నల్లగొండ జిల్లా అసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఈ మేరకు నిందితులపై హత్య కేసు నమోదు చేసిరిమాండ్‌కు పంపినట్లు చెప్పారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ రూరల్ సిఐ వీరబాబు, ఎస్ఐ నరేష్‌కుమార్, హెడ్‌కానిస్టేబుల్ నాగేశ్వర్‌రావు,కానిస్టేబుల్ ఉషలున్నారు.

# కారు ఢీ కొని వ్యాపారి మృతి

**తిరుమలగిరి ప్రభాతవార్త:**



ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొని వ్యాపారి మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి జరిగింది. ప్రత్యక్ష సాక్షులు, పోలీసులు తెలిపిన వివరాలు.. తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన ఇమ్మడి వెంకటేశ్వర్లు, గబ్బెట సత్యనారాయణ(71)లు మిల్లులో పని ముగించుకొని ద్విచక్ర వాహనాంపై తిరుమలగిరికి వస్తుండగా రాత్రి సూర్యాపేట రోడ్‌లో సంపతన రెడ్డి హోటల్ ముందు బైకును కారు డ్రైవర్ అజాగ్రత్తగా నడుపుతూ వెనుక నుండి ఢీ కొట్టడంతో ద్విచక్ర వాహనంపై వెనుక సీట్ల కూర్చున్న సత్యనారాయణకు తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం 108 వాహనంలో సూర్యాపేట తరలించగా అక్కడ మృతి చెందాడు. ఎస్ఐ కే.సత్యనారాయణ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# పేలి కాలిన ట్రాన్స్ఫర్మర్

**తిరుమలగిరి ప్రభాతవార్త:**



తిరుమలగిరి మండలం వెలిశాల ఎక్స్ రోడ్ సమీపంలో విద్యుత్ ట్రాన్సాఫర్మర్ పేలి మంటలు ఏగిసిన సంఘటన గురువారం జరిగింది. ట్రాన్సాఫర్మర్ నుండి ఒక్కసారే శబ్ధం వచ్చి పేలి మంటలు వచ్చాయని, ట్రాన్స్ఫర్మర్ లోని ఆయిల్ 15, 20 ఫీట్లు ఎత్తు చిమ్మడంతో మంటలు ఎగిసి పడ్డాయని ప్రత్యేక్ష సాక్షులు తెలిపారు. ప్రమాద సమయంలో ఆ ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. తిరుమలగిరి మండలంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వలన ఎలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# ఇన్‌స్పైర్ మనక్‌కు ఆన్‌లైన్ నామినేషన్‌ల ఎంట్రీ

*నడిగూడెం,జూలై11, ప్రభాతవార్త :*

2024 -2025 విద్యాసంవత్సరానికి గాను యాజమాన్యాల పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 10 వతరగతి చదువుతున్న విద్యార్థులకు ఇన్స్‌పైర్ మనక్‌కు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఆన్‌లైన్ నామినేషన్ ఎంట్రీ ప్రారంభం అయింది. సెప్టెంబర్ 15వ తేదీ వరకు ఆన్‌లైన్ నామినేషన్‌ల ఎంట్రీ చేసుకోవచ్చునని అధికారులు తెలిపారు. విద్యార్థులను పాఠశాల స్థాయి నుంచే ప్రయోగాల వైపు మల్లించి నూతన ఆవిష్కరణలు చేపట్టి ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. జిల్లాలో 234 ప్రభుత్వ ఉన్నత, 78 ప్రాథమికోన్నత, 230 ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. 6వ తరగతి నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులకు ఇన్స్‌పైర్ మనక్ అవార్డుకు అర్హులు. ఈ నెల 1 నుంచి నామినేషన్‌ల ఎంట్రీ ప్రారంభమైంది. ఇన్స్‌పైర్‌మనక్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ పద్దతిలో నామినేషన్‌లు ఎంట్రీ చేయాలి. ఈ మేరకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను విద్యార్థులను ప్రోత్సహించాలని విద్యార్థులకు ఆదేశించారు. వివరాలకు జిల్లా సైన్స్ అధికారిని సంప్రదించాలన్నారు. ఆగష్టు 30 వరకు వివిధ ప్రాజెక్టులకు సంబంధించి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అధికారులు కోరారు. అన్ని పాఠశాలను తరగతుల వారీగా విద్యార్థులకు ప్రాజెక్టులను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. ఎంపికైన ప్రాజెక్టుకు జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయిలో నగదు అవార్డులను అందజేయనున్నారు. ఎంపికైన ప్రాజెక్టు తయారు చేయడానికి ఖర్చుల కింద రూ.10వేలు, విద్యార్థి బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు. జిల్లా స్థాయిలో వచ్చిన ప్రాజెక్టు నుంచి 10 శాతం ఉత్తమ ప్రాజెక్టులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. రాష్ట్ర స్థాయిలో వచ్చిన ప్రాజెక్టుల నుంచి 10 శాతం ప్రాజెక్టులను జాతీయ స్థాయికి ఎంపిక చేస్తారు. జాతీయ స్థాయికి ఎంపికైన ప్రాజెక్టులకు రూ.10వేలు చొప్పున విద్యార్థి బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, అధికారులు కోరారు.



# కోదాడ వార్త

# ధరఖాస్తులకు నేడు తుది గడువు

*నడిగూడెం,జూలై11, ప్రభాతవార్త :*

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మిగులు సీట్ల భర్తీకు గాను ఈ నెల 12 ధరఖాస్తులు చేసుకునేందుకు తుది గడువుగా అధికారులు నిర్ణయించారు. 5 నుంచి 9వ తరగతి వరకు పలు కారణాలతో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకు గాను ఈ నెల 12 వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలి. రూ.100 ఫీజు చెల్లించి ధరఖాస్తులో వివరాలను నమోదు చేయాలి. విద్యార్థులు చదువుతున్న పాఠశాల నుంచి స్టడీ సర్టిఫికేట్, ఆధార్‌కార్డ్, ఫోటో, మొబైల్ నెంబర్, విద్యార్థి సంతకం, స్కాన్ చేసి ధరఖాస్తుకు జత చేసి సబ్మిట్ చేయాలి. నల్గొండ జిల్లాలో 10 సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సూర్యాపేట జిల్లాలో 8, యాదాద్రి భువనగిరి జిల్లాలో 7, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు ఉన్నాయి. గతంలో అర్హత పరీక్షకు హాజరై సీటు వచ్చిన ఏమైనా కారణాలతో కేటాయించిన గురుకుల పాఠశాలలో చేరని విద్యార్థులు తిరిగి సీటు పొందే అవకాశం ఉంది. పరీక్ష రాసి సీటు పొందని వారు కూడా అర్హులు. అనాద చిన్నారులు, దివ్యాంగులు, పరీక్షకు హాజరు కాని వారు కూడా ధరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. నేడు తుది గడువు కావడంతో అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

# భవిష్యత్తు భారతీయ జనతా పార్టీదే

**-6 గ్యారంటీలు అమలు చేయకపోతే పోరాటం**

*ప్రభాతవార్త, సూర్యాపేట:*

గురువారం భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ సమీక్ష(రివ్యూ) సమావేశం జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్‌లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీని రెండో స్థానంలోకి తెచ్చిన నల్లగొండ పార్లమెంట్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే ఉత్సాహంతో ప్రజల పక్షాన పోరాడి వచ్చే ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంట్ స్థానం నుండి బీజేపీ విజయం సాధిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోతే ప్రజల తరపున పోరాటం చేస్తామని హెచ్చరించారు.



వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలలో విజయం సాధించడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వర్షిత్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషనన, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఇంటర్ అడ్మిషన్‌లు

*నడిగూడెం,జూలై11, ప్రభాతవార్త :*

జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్‌మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలు కొనసాగుతున్నాయి. 2024 -2025 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్‌లను ప్రారంభించారు. జూన్ 01వ తేదీన కళాశాలలో పునఃప్రారంభం అయ్యాయి. జనరల్ కౌన్సిల్‌తో పాటు వృత్తివిద్యాకోర్సుల్లో చేరేందుకు ఈ నెల 91వ తేదీ వరకు ధరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. ప్రభుత్వ కళాశాలల్లో ప్రవేశాల పెంపుకు చర్యలు తీసుకుంటున్నారు. లెక్చరర్‌లు 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను కలిసి కళాశాలలో చేరాలని కోరుతున్నారు. ఇప్పటి వరకు జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఆయా గ్రూపుల్లో 850ల మంది విద్యార్థులు చేరారు. రెగ్యులర్ కోర్సులతో పాటు ఒకేషనల్ కోర్సుల్లో కూడా విద్యార్థులు చేరేలా లెక్చరర్‌లు చర్యలు తీసుకుంటున్నారు. ఈ నెల 31 అడ్మిషన్‌లకు తుది కావడంతో లెక్చరర్‌లు గ్రామాల్లో ప్రచారం చేస్తూ విద్యార్థులను చేర్చుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

# నిబంధనల మేరకే రుసుము తీసుకోవాలి: తహసిల్దార్

*మునగాల ప్రభాతవార్త:*



నిబంధన మేరకు మీ సేవలో రుసుము తీసుకోవాలని గురువారం తహసిల్దార్ కార్యాలయంలో మీసేవ ఆపరేటర్ల నిర్వహించిన సమావేశం తహసిల్దార్ ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీసేవ ఆపరేటర్లు ప్రభుత్వం నిర్ణయించిన ధరలు మాత్రమే వసూలు చేయాలన్నారు. అంతకంటే ఎక్కువ వసూళ్లు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సదరం సర్టిఫికెట్ల కోసం ట్రై చేసుకున్న దివ్యాంగుల నుంచి అధికంగా వసూళ్లు చేయవద్దని హెచ్చరించారు. మీ సేవ ఆపరేటర్లకు బయట వ్యక్తుల నుంచి ఎలాంటి ఇబ్బంది కలిగిన తమకు ఫిర్యాదు చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ఈ సందర్భంగా మీసేవ బాండ్ పేర్లు మీసేవ సెంటర్‌లోనే కాకుండా ఇతర ఇంటర్నెట్, సిఎస్సి సెంటర్‌లో కూడా ఉన్నాయని, మునగాల సామాజిక కార్యకర్త గంధం సైదులు తహసిల్దార్‌కు ఫిర్యాదు చేశారు. వీటి మీద తనిఖీలు చేయాలని కోరారు. స్పందించిన ఆయన త్వరలోనే సెంటర్‌పైన తనిఖీలు చేస్తామన్నారు. అనంతరం మీ సేవ ఆపరేటర్లకు వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, నిర్వహణ విషయంలో పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడితే డీలర్లపై కఠిన చర్యలు

**కోదాడ ప్రభాతవార్త:** స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో గురువారం రేషన్ డీలర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, ఆర్డీవో సూర్యనారాయణలు మాట్లాడుతూ.. ప్రజా పంపిణీ వ్యవస్థలో ప్రధాన పాత్ర వహించే రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితేప కఠిన చర్యలు తీసుకోబడతాయని వారు హెచ్చ రించారు. ఈ సమావేశంలో డివిజన్‌లోని రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# న్యాయవాదులపై వరుస దాడులు ఆందోళనకరం

*కోదాడ ప్రభాతవార్త:*

కోర్టు ఆవరణలో గురువారం సిద్దిపేట న్యాయవాదిపై పోలీసులు చేసిన దాడిని కోదాడ బార్ అసోసియేషన్ నాయకులు తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర బార్ అసోసియేషన్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపుమేరకు కోదాడ కోర్టు ఆవరణలో న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ఆర్‌కే మూర్తి మాట్లాడుతూ.. చట్టాన్ని గౌరవించాల్సిన పోలీసులే చట్ట వ్యతిరేకంగా న్యాయాన్ని రక్షించే న్యాయవాదులపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గట్ట నరసింహారావు, బార్ అసోసియేషన్ సభ్యులు కోడూరు వెంకటేశ్వరరావు, హేమలత, దొడ్డ శ్రీధర్, నాగుల్ పాషా, సామా నవీన్ కుమార్, సీనియర్ న్యాయవాదులు ఎలక సుధాకర్ రెడ్డి, తమ్మినేని హనుమంతరావు, కాకర్ల వెంకటేశ్వర్లు, వి.రంగారావు, చిలువేరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

*మునగాల ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కలకోవ గ్రామంలో ప్రాథమిక పాఠశాల కలకోవ సంవత్సరాలుగా పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను ఘనంగా గ్రామ మాజీ సర్పంచ్ కొంపెల్లి సుజాత వీరబాబు గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు గన్న భవాని నరసింహారావుల ఆధ్వర్యంలో గ్రామప్రజల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ.. పాఠశాలలో గత కొద్ది సంవత్సరాలుగా పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు వై.విక్రమ్ రెడ్డి, వై.సుభాష్ చంద్రబోస్, ఎస్.రాములు, పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేసి, పిల్లల సంఖ్యను పెంచారన్నారు. వారి సేవలను అభినందించారు. వారి స్థానంలో వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దొంతగాని సుధాకర్, హై స్కూల్ చైర్మన్ చిర్రా వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పనస విజయ్, మండల కానంరగెస్ పార్టీ నాయకులు మండవ చంద్రయ్య, మాజీ వార్డు మెంబర్ మునగలేటి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలి

**కోదాడ ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు పాఠశాల నుంచి సాధారణ బదిలీల్లో భాగంగా పదోన్నతులపై వెళుతున్న ఉపాధ్యాయులకు గురువారం ఆత్మీయ అభినందన వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్ మాట్లాడుతూ.. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులు విధులను సక్రమంగా నిర్వహిస్తే మంచి పేరు ప్రఖ్యాతలతో పాటు జీవితం ధన్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు దండాల మధు, శ్రీనివాస్ రెడ్డి, రాజారాం సరిత, శ్రీనివాస్, భవాని, బిక్షంలను శాలువా, మెమొంటో, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు మీనాక్షి, మార్కండేయులు, శ్రీనివాస్ రెడ్డి, లింగయ్య, బడుగుల సైదులు, చారి, ఖాజా, జానకి రామ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ సింగిల్స్ విభాగంలో విజేతగా నిల్చిన అందోజు

సంస్థాన్‌నారాయణపురం, జూలై 11 ప్రభాతవార్త




వయస్సుతో సంబంధం లేకుండా క్రీడలు ప్రజల రోజువారి జీవనంలో భాగమవ్వాలని అందోజు శంకరాచారి అన్నారు. హైద్రాబాద లోని ఒలింపస్ స్పోర్ట్స్ కాంప్లెక స్‌లో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న బ్యాడ్మింటన్ టోర్నమెంట స్‌లో ఆయన సింగిల్ విభాగంలో విజేతగా నిలిచారు. విజేతలకు యాదాద్రి జిల్లా పూర్వ డిఎంహెచ్ఓ డా॥కాపూరి మల్లికార్జున్‌రావు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ టోర్నమెంట్స్‌లో గెలుపొందిన విజేతలను ఆయన అభినందించారు.

## కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలి

ప్రభాతవార్త, సూర్యాపేట:



కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించి జిల్లాలో జనాభా పెరుగుదలను అరికట్టుటకు కృషి చేయాలనిజిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకలలో ప్రతి ఒక్కరూ జనాభా పెరుగుదలపై అవగాహన కలిగి ఉండాలని , జనాభా పెరుగుదల దాని ప్రభావం సమాజంలో అన్ని రంగాలలో ప్రభావం చూపుతుందని, అభివృద్ధికి నిరోధకంగా మారుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్త్రీల వైద్య చికిత్స నిపుణులు డాక్టర్ బి.వనజ, కుటుంబ సంక్షేమ అధికారిని డాక్టర్ జయ శ్యామ్ సుందర్, డాక్టర్ పి.వెంకటరమణ, డాక్టర్ బి.చంద్రశేఖర్, డాక్టర్ కోటి రత్నం, డాక్టర్ నాజియ తబస్సుమ్ ప్రసంగించారు. తదుపరి కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించిన అర్హులైన దంపతులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. కుటుంబ నియంత్రణ పద్ధతులతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డాక్టర్లకు, సూపర్వైజర్లకు, ఆరోగ్య సిబ్బందికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విస్తరణ, మీడియా అధికారి ఏ.అంజయ్య గౌడ్ సమన్వయం చేసారు.

## సనాతన ధర్మాన్ని పెంపొందించేందుకు పేద పాఠశాలలు ఆవశ్యం

ప్రభాతవార్త, సూర్యాపేట:



ప్రపంచంలోనే అతిపెద్ద భారతీయ సనాతన ధర్మాన్ని పెంపొందించుటకు వేద పాఠశాలలు గోశాలలు అభివృద్ధి ఎంతో ఉపయోగకరమని కంచి కామాక్షి దేవాలయం ప్రధాన పూజారి సురేష్ శర్మ, సదాఆచర్ ట్రస్ట్ కన్వీనర్ ఈగ దయాకర్ గుప్త తెలిపారు. కంచిలోని శ్రీ రాజేశ్వరి దేవస్థానం పీఠాధిపతి శ్రీ శివానంద స్వామి తెలంగాణ రాష్ట్రంలో పర్యటనలో భాగంగా గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సదాచార్ ట్రస్ట్ కన్వీనర్ ఈగ దయాకర్ గుప్తా నివాసంలో విడిది చేశారు. ఎవరైనా ఆర్థికంగా వెనుకబడిన వివాహము చేసుకునే హిందూ వధువులు తెల్ల రేషన్ కార్డు, పెళ్లి కార్డుతో సంప్రదించినట్లయితే పుస్తెలు, ముట్టేలు, నూతన వస్త్రములు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సదా చార్ ట్రస్ట్ సభ్యులు మిర్యాల శివకుమార్, కవిత, ఈగా విజయలక్ష్మి, బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# బీబీనగర్‌లో భారీ అగ్ని ప్రమాదం



భారీగా ఎగిసిపడిన మంటలు





### అర్ధరాత్రి ఉలిక్కిపడ్డ పట్టణ వాసులు

బీబీనగర్, జూలై 11 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని శ్రీ సాయి తేజ సిమెంట్ ట్రేడర్స్ హార్డ్వేర్ షాపులో బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఒక్క సారిగా మంటలు ఎగిసిపడ్డాయి. స్థానికులు పోలీసులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అర్ధరాత్రి దాటాక పట్టణ కేంద్రానికి చెందిన పలుగుల శ్రీనివాస్‌కు చెందిన శ్రీ సాయితేజ సిమెంట్ ట్రేడర్స్ హార్డ్వేర్ షాపులో ఒక్క సారిగా మంటలు చెలరేగడంతో ఎదురుగా ఉన్న స్థానికులు షాపు యజమానికి సమాచారం అందించారు. హుటా హుటీన షాపు వద్దకు చేరకుని పోలీసుకుల సమాచారం అందించడంతో అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అర్పివేసే ప్రయత్నం చేశారు. అప్పటికే షాపులో ఉన్న పెయింట్ సామాగ్రి, డబ్బాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడడంతో అగ్నిమాపక సిబ్బంది పోలీసులు చాలా సేపు మంటలు అర్పేందుకు తవ్ర ప్రయత్నం చేశారు. షాపు చుట్టు పక్కల ఉన్న ప్రజలను వారి ఇండ్ల నుంచి ఖాళీ చేయించారు. ఎట్టకేలకు తెల్లవారు జాములోపు మంటలను పూర్తిగా ఆపివేయడంలో సఫలీ కీతులయ్యారు. ఈ సంఘటనలో పెద్ద ఎత్తున ఆస్తి నస్టం జరిగిందని, అది ఎంత మొత్తంలో జరిగిందని అంచనాల్లో నిమగ్నమయ్యారు. ఈ ప్రమాదంలో పెద్ద ఎత్తున ఆస్థి నస్టం జరిగినప్పటికీ ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో చుట్టుపక్కల నివాసముంటున్న ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. పట్టణ కేంద్రంలో అర్ధరాత్రి వేళ ఇలాంటి భారీ అగ్ని ప్రమాదం జరగడంతో పట్టణ వాసులు ఒక్క సారిగా ఉలిక్కిపడ్డారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు తమ ధర్యాప్తును కొనసాగిస్తున్నారు. ఏది ఏమైనా పట్టణ కేంద్రంలో ఇలాంటి భారీ అగ్ని ప్రమాదం జరగడం పెద్ద ఎత్తున అస్థినష్టం జరిగినప్పటికీ ఎలాంటి ప్రాణహాని జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

### భూదాన్‌పోచంపల్లిలో..

భూదాన్‌పోచంపల్లి మండలంలోని దోతిగూడెం గ్రామ శివారులో గల ఓజో పరి శ్రమలో బుధవారం అర్ధరాత్రి విద్యుదాఘాతనికి గురై భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాందలో పరిశ్రమలోని పత్తి పంటలకు పిచికారి చేసే ఎరువులు, రసాయనాల తయారీకి ఉపయోగించే ముడి సరుకులు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఒక్క సారిగా మంటలు ఎగిసిపడటంతో సమీపంలోని పరిశ్రమల్లోని కార్మికులు, గ్రామ ప్రజలు భయాందోలనకు గురయ్యారు. మంటలు భారీగా ఎగిసిపడటంతో అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అర్పివేశారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో ఎవ్వరు లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని, ఆస్థినష్టం జరిగింది. జరిగిన ఆస్థినష్టంను పరిశ్రమ యాజమాన్యం అంచనా వేస్తుంది. పూర్తి వివరాలు తెలియాల్సి వుంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నారు.

## ప్రభుత్వాలు మారినా ప్రభుత్వ పాఠశాల సమస్యలు తీరవా



బీబీనగర్, జూలై 11 ప్రభాతవార్త

కతెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పట్టించుకునే నాధుడే లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ అన్నారు. గురువారం బీబీనగర్ మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని కోరుతూ రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలను కల్పించడంలో విఫలమైందన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన వడ్డింపును ఆయన పరిశీలించారు. ప్రభుత ్వ పాఠశాలలను బలోపేతం చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. నూతన ప్రభుత్వ పాఠశాలలపైన శ్రద్ధ వహించి ప్రభుత్వ విద్యను బలోపేతంకై పూనుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనం మరింత నాణ్యతతో పెట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. బస్సు సౌకర్యాలు లేక పేద విద్యార్థులు ఇబ్బందులకు గురౌతున్నారని, గ్రామాల నుంచి పట్టణాలకు, జిల్లా కేంద్రాలకు మెరుగైన ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్, మండల అధ్యక్షులు లోకదాస్ పవన్, విద్యార్థులు తదితరులున్నారు.

## ఎస్.లింగోటంలో 'దివీస్' వాటర్ ప్లాంట్ ప్రారంభం

చౌటుప్పల్, జూలై 11 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం ఎస్.లింగోటం గ్రామంలో దివీస్ యాజమాన్యం రూ.5.36 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను పంచాయతీ కార్యదర్శి బి.జ్యోతి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో పరిశ్రమల యాజమాన్యాలు ముందుకు వచ్చి నిధులు కేటాయించిన దివీస్ యాజమాన్యంకు ధన్యవాదాలు తెలిపారు. మిగతా పరిశ్రమలు సైతం గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, దివీస్ అధికారులు బి.గోపి, వి.వంశీకృష్ణ తదితరులున్నారు.



## ఎయిమ్స్‌లో నూతన ఓపిజి యంత్రానికి పూజలు

బీబీనగర్, జూలై 11 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో ఎయిమ్స్ ఆస్పత్రిలో డెంటిస్ట్ విభాగంలో డెంటిస్టులు భాగంలో గురువారం ఎండిఎస్ కార్యక్రంలో భాగంగా నూతన ఓపిజి యత్రాన్ని ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొ.వికాస్ బాటియా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన దంత సేవలను అందించేందుకు ఓపిజి యంత్రం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ రాహుల్ నారంగ్, డా॥అభిషేక్ అరోరా, డా॥సంగీత సంపత్, బిపిన్ వర్గాస్, డా॥అనురాధ్ నేగి, డా॥ప్రణీత, డా॥విజయ్, డా॥శ్యామల తదితరులున్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### ...సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

***చండూరు,11జులై,ప్రభాతవార్త:***

తెలంగాణ రాష్ట్రంలో 2018కన్నా ముందు ఉన్న రైతు పంట రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని ,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని కోరారు.గురువారం చండూరులోని సిపిఐ కార్యాలయం మాదగోని నరసింహ భవనంలో బొల్గూరి నరసింహ అధ్యక్షతన జరిగిన మునుగోడు నియోజకవర్గం సిపిఐ మండల కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో 2018కన్నా ముందు రైతు పంట రుణాలు 2లక్షలను పూర్తిగా మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిదంగా రైతుభరోసా 1500,నూంతన రేషన్ కార్డులు ,అర్హులైనవారికి కొత్త పెన్షన్,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు పూర్తి సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు.చండూరు మండలంలో చిన్ననీటి వనరులైన బెండలమ్మ చెరువు,ఫెసిలేటి వారు, ఫీడర్ ఛానల్,వెల్మకన్నె ఫీడర్ చానల్‌లపే పూర్తి చేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.పార్టీ నిర్మాణ కౌన్సిల్ సమావేశాలు జులైలోగా పూర్తి చేయాలని, త్వరలో రానున్న



స్థానిక సంస్థ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు బొల్గూరి నరసింహ, నలపరాజు రామలింగయ్య, ఆర్ అంజాచారి,తీర్పారి వెంకటేశ్వర్లు, గురిజా రామచంద్రం, మండల పార్టీ కార్యదర్శులు నలపరాజు సతీష్‌కుమార్, చాపల శ్రీను,ఈదుల భిక్షంరెడ్డి,సూదనబోయిన రమేష్, పల్లె యాదయ్య,బొడ్డు వెంకటేశ్వర్లు,సూర్గి చలపతి,బూడిద సురేష్,బరిగెల వెంకటేష్ ,జగన్,రాజు ,బొమ్మరబోయిన లాలు తదితరులు పాల్గొన్నారు.




# నిరుద్యోగులపట్ల రాష్ట్ర ప్రభుత్వ తీరు బాధాకరం

***మర్రిగూడ,11జులై,ప్రభాతవార్త :***

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల అవలంభిసునతన్న తీరు చాలా బాధాకరంగా ఉన్నదని బిఆర్ఎస్వీ మునుగోడు నియోజకవర్గ కార్యదర్శి సుంకరి మల్లేష్ గౌడ్ విచారం వ్యక్తం చేశారు.గురువారం స్థానిక మర్రిగూడ మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన రోజునుండి రాష్ట్రంలో సమైక్య పాలన తలపిస్తుందని ,నాటి ఉమ్మడి రాష్ట్రంలోని రాచరికపు ఆనవాళులన



మళ్లీ మొదలయ్యాయని విమర్శించారు.ప్రశ్నించే నిరుద్యోగులను అక్రమ అరెస్టులతో ఇబ్బందులకు గురి చేస్తూ ప్రభుత్వం పబ్బం గడుపుతుందని అన్నారు.టెట్,డిఎస్సి స్వల్పకాల వ్యవధిలో నిర్వహించడంతో అభ్యర్థులు నష్టపోతారని తక్షణమే డిఎస్సీని వాయిదా వేయాలని, 25 వేలతో మెగా డిఎస్సీ నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నిరుద్యోగల ఓట్లతో గెలిచిన సిఎం రేవంత్‌రెడ్డి వారిపట్ల మొహం చాటేయడం సిగ్గుచేటన్నారు.ప్రభుత్వం ఏర్పడి 7 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఒక్క ఉద్యోగం నింపలేదన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్‌లకు ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు పోసింగ్ ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు.నిరుద్యోగులపట్ల మొండి వైఖరి విడనాడి సానుకూలంగా వ్యవహరించాలన్నారు.డిఎస్సీ వాయిదాతోపాటు జాబ్ క్యాలెండ్‌ని తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



### ..ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

***చండూరు,11జులై,ప్రభాతవార్త:***

మున్సిపాలిటీలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హామీ ఇచ్చారు.మున్సిపల్ కార్మికులు తమ గత నాలుగు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఈ నెల 1వ తేదీనునండి సమ్మె చేపట్టారు.కాగా ఎమ్మెల్యే హామీ మేరకు వారు సమ్మె విరమించారు.వారి సమస్యలు తెలుసుకునేందుకు ఎమ్మెల్యే గురువారం చండూరు గెస్ట్ హౌజ్‌కు వచ్చి కార్మికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కార్మికులు తమకు రెండు నెలల జీతాలు, తొమ్మిది నెలల పిఎఫ్ ఇవ్వలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.దీంతో ఆయన మున్సిపల్ కార్మికులు ఆదాయ వ్యయాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.మున్సిపాలిటీలో ఆదాయాన్ని పెంచుకునేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.కార్మికులకు ప్రతి నెల జీతాలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజలకు ఇబ్బంది కలిగేలా కార్మికులు సమ్మె చేయవద్దని,సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు.అనంతరం కార్మికులు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మణికరన్,మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్, కోడి గిరిబాబు, కోడి శ్రీనివాసులు,మంచుకొండ సంజయ్,నల్లగంటి మల్లేష్, పల్లె వెంకన్న,ఇరిగి రాజు,మేకల సాగర్‌రెడ్డి,మున్సిపల్ కార్మికులు సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# ఏర్పుల సాయిలు మృతి బాధాకరం

### ...కంకణాల వెంకట్‌రెడ్డి

**చింతపల్లి,11జులై,ప్రభాతవార్త:** చింతపల్లి మండలం వింజమూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పుల సాయిలు మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం వింజ మూరులో సాయిలు మృతదేహానికి పూలమాల



వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దండేటికార్ ప్రసాద్,మోహన్,రమావత్ బిచ్య నాయక్, చందర్ నాయక్,ఆరెకంటి రాధా కృష్ణ,బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఏర్పుల జంగయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా

### ..ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

***మునుగోడు,11జులై,ప్రభాతవార్త:***



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వనమహోత్సవం సందర్భంగా మొక్కను నాటారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.మొక్కల సంరక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు.గత ప్రభుత్వం పాఠశాల అభివృద్ధి గురించి పట్టించుకోలేదని ,కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. పాఠశాలలో బాలబాలికలకు మరుగుదొడ్ల సమస్య ఉన్నదని పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాద్యాయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపిడివో పూజ,పంచాయతీ రాజ్ ఏఈ సతీష్‌రెడ్డి,ఎంపివో స్వరూపరాణి, ఏపివో శ్రీనయ్య, పాఠశాల ఉపాద్యాయులు,విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

# భూసమస్య తీర్చాలంటూ గాంధీభవన్ మెట్లెక్కిన

### ..మర్రిగూడ మండల దివ్యాంగుడు నరేందర్

***మర్రిగూడ,11జులై,ప్రభాతవార్త :***

గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ధరణిని రద్దు చేసి భూసమస్య తీర్చేందుకు చర్యలు చేపట్టాలని మర్రిగూడ మండలం దామెరపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు చిత్తపూరి నరేందర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన గాంధీభవన్‌లో కాంగ్రెస్



రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ ఎంపి మదుయాష్కి గౌడ్‌ను కలిసి తన గోడు వెళ్లబుచ్చారు.టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు భూసమస్యలను తెచ్చి పెట్టేందుకు ధరణి అని దౌర్భాగ్య ఆన్‌లైన్ పథకం ప్రవేశపెట్టిందని ఆవేధన వ్యక్తం చేశారు.ఈ ధరణి పెత్తందార్లకు,దొరలకు మాత్రమే అవకాశాన్ని కల్పించే విదంగా మలుచుకున్నారన్నారు.సిఎం కెసిఆర్ పేద, చిన్న, సన్నకారు రైతులను భూసమస్యలలో ఇరికించారన్నారు.రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం అందుగుల గ్రామంలో రెండున్నర ఎకరాలు వారసత్వంగా ఉన్న భూమి ధరణి వల్ల అన్యాయం జరిగిందని , తక్షణమే విచారణ జరిపించి న్యాయం చేకూర్చాలని రాష్ట్ర కాంగ్రెస్ కమిటి ప్రచా కమిటి చైర్మన్ మధుయాష్కి గౌడ్‌ను కన్నీరు మున్నీరుగా విలపిస్తూ వేడుకున్నారు.తక్షణం తన భూమి విచారణ జరిపించి కాంగ్రెస్ పార్టీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నరేందర్ తెలిపారు.

# ప్రజావాణి ధరఖాస్తుల స్వీకరణ

### ... అధికారులు స్వీకరించిన ధరఖాస్తులు 12

**మర్రిగూడ,11జులై,ప్రభాతవార్త :** మర్రిగూడ మండలంలో గురువారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయా గ్రామాలనుండి సంబందిత అధికారులు తీసుకున్న ధరఖాస్తులు 12 మాత్రమే.మండలంలోని 20 గ్రామ పంచాయతీల్లో పాల్గొన్న ప్రత్యే అధికారులు,కార్యదర్శులు ఆయా శాఖల సంబందిత అధికారులకు 12 ధరఖాస్తులు అందజేసినట్లు తెలిపారు.ఈ కార్య క్రమంలో ఎంపిడివో జిసి మున్నయ్య,కార్యదర్శి యూసఫ్,ఎంపి వరవీ కుమార్, ఎండి ఫాతిమా,భారతమ్మ, కౌసల్య,పద్మ, సునీత, బాలమని, రమాదేవి, యాదమ్మ,విమల,విజయ,ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు ,తదితరులు పాల్గొన్నారు.



# మూసీని ఆధునీకరించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి

## సిపిఐఎం పార్టీ డిమాండ్

<ins>*కేతేపల్లి, జులై 11, ప్రభాతవార్త:*</ins>

కేతేపల్లి మండల కేంద్రంలోని సిపిఐ ఎం పార్టీ కార్యాలయంలో ఆపార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ యం పార్టీ జిల్లా కమిటి సభ్యులు బొజ్జ చిన్నవెంకులు మాట్లాడుతూ జిల్లాలో రెండవ పెద్ద ప్రాజెక్టు అయినటువంటి మూసీ ప్రాజెక్టుని నాలుగు టిఎంసీల నీటి సామర్థ్యంతో ఏర్పాటు చేయబడింది. అది ఈరోజు సిల్టు పేరుకుపోయి రెండు టింఎసీల నీటి సామర్థ్యానికి నల్లగొండ పరిమితమైంది. దీని వలన ఉమ్మడి నల్లగొండ జిల్లా నకిరేకల్ సూర్యాపేట నల్లగొండ మిర్యాలగూడ నాలుగు నియోజకవర్గ ప్రాంతాల రైతాంగానికి సాగునీరు అందిస్తున్నటువంటి ప్రాజెక్టు నేడు ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురైంది. సిల్టు పేరుకుపోవడం వలన నీటి సామర్థ్యం తగ్గి చివరి ఆయకట్టు రైతాంగానికి నీరు సరిపోయే విధంగా లేక రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాక డిస్టిబ్యూటర్ల నిర్వహణ సరిగా లేకపోవడంతో నీటి వృధా అవుతుంది. జాతీయ రహదారి నుండి కాసనగోడు 14వ నెంబర్ డిస్టిబూటర్ వరకు గత 20 సంవత్సరాల క్రితం కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా నిర్మించబడినటువంటి బిటి రోడ్డు నిరాధరణకు గురై గుంతల మయం అయి ఉన్నది. అదేవిధంగా 14వ డిస్టిబూటర్ నుండి మూసి గురుకుల పాఠశాల వరకు ఐదు కిలోమీటర్ల ఉన్నటువంటి రోడ్డు కంపచెట్లు అల్లుకుపోయి ప్రజలు నడిచే విధంగా లేదు గత మూడు ప్రభుత్వాల పాలనలో ప్రజా ప్రతినిధులు ఎన్నికల సమయంలో




ఇచ్చిన వాగ్ధానాలకే పరిమితం అవుతోంది. జిల్లాలో నాగార్జునసార్ తర్వాత రెండవ అతిపెద్ద సాగునీటి ప్రాజెక్టు అయినటువంటి మూసీ ప్రాజెక్టును సిల్టు తొలగించడంతో పాటు పర్యాటక ప్రాజెక్టుగా అయినటువంటి మూసీ కుడికాలువ 65వ జాతీయ రహదారి నుండి కాల్వ వెంట చివరి వరకు రైతులకు ఉపయోగపడే విధంగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్థు మారయ్య, మాజీ మండల కార్యదర్శి లకపాక రాజు రైతు సంఘం జిల్లా నాయకులు ఏళ్ళ అశోక్‌రెడ్డి, కోట లింగయ్య, చెరుకు సత్తయ్య, వీరబోయిన సౌడయ్య, కర్ర బాలయ్య, కూకుట్ల శోభన్, గుండగాని, భాగ్యమ్మ మొదలగువారు పాల్గొన్నారు.

# గుండ్రాంపల్లి మహా పాదయాత్రకు ఘన స్వాగతం

<ins>*చిట్యాల రూరల్, జులై 11, ప్రభాతవార్త:*</ins>

మెదక్ పార్లమెంట్ సభ్యుడిగా మాధవనేని రఘునందన్‌రావు గెలిచిన నేపథ్యంలో పటాన్ చెరువులోని మహంకాళి ఆలయం నుంచి ఆయన ప్రధాన అనుచరుడు, వ్యక్తిగత సహాయకుడు రాచమల్ల సంతోష్‌గౌడ్ బృందంతో విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం వరకు చేపట్టిన మహాపాదయాత్ర బుధవారం రాత్రి చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా పాదయాత్ర బృందం సభ్యులకు బిజెపి ఓబిసి మోర్చా నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ గరిషె రవికాంత్ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు పూలమాల వేసి శాలువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దగోని అంజన్ కుమార్, బూత్ అధ్యక్షులు గరిషె లింగస్వామి, నర్సింగ్ వెంకటేష్ గౌడ్, నాయకులు గరిషె శ్రీనివాస్, గరిషె వెంకటేష్, జవాజి రమేష్, బొడిగె అంజయ్య గౌడ్, బుస్సు నర్సింహ, వెల్లంకి లక్ష్మణాచారి, బత్తుల సైదులు,



నల్లగంటి సైదులు, కుంభం శేఖర్, మిద్దెల విజయ్ కుమార్, గరిషె అరవింద్, బండ నవీన్, బాలగోని నాగార్జున, రెడపాక జంగయ్య, దోర్నాల వినోద్, అనుముల కృష్ణకాంత్, గరిషె రామకృష్ణ, ఆకుల సురేష్, హేమంత్, బండ చందు, గరిషె నవీన్, అభినవ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# 11కెవి విద్యుత్ తీగలు తొలగించాలి

## సిపిఐ(ఎం) మండల కమిటి సభ్యుడు కత్తుల లింగస్వామి



**చిట్యాల రూరల్, జులై 11, ప్రభాతవార్త:** చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని 8,9,10 వార్డుల్లోని నివాసాల మీదుగా ప్రమాదభరితంగా ఉన్న 11కెవి విద్యుత్ తీగలను తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని కోరుతూ సిపిఐ(ఎం) పార్టీ చిట్యాల రూరల్ మండల కమిటి సభ్యులు కత్తుల లింగస్వామి ఆపార్టీ నాయకులతో కలిసి గురువారం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి శ్రవణ్ పంచాయతీ కార్యదర్శి ఎం.కృష్ణయ్యలకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కత్తుల లింగస్వామి మాట్లాడుతూ గత కొన్నేళ్ళుగా 11కెవి విద్యుత్ తీగలు నివాసాల మీదుగా సాగుతున్న నేపథ్యంలో వర్షాలు, గాలిదుమారాల కారణంగా ఆయా వార్డుల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రమాదాల బారిన పడుతున్నారని వివరించారు. గతంలో పలుమార్లు సమస్యను విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని, ఇప్పటికైనా వెంటనే స్పందించి విద్యుత్ తీగలను వేరేచోటుకి మార్చాలని ఆయన అధికారులను కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆ పార్టీ గ్రామశాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య, నాయకులు జోగు లక్ష్మయ్య, రమేష్, సత్తయ్య, ముత్తయ్య, లింగస్వామి, యాదయ్య తదితరులు ఉన్నారు.

# పాదయాత్ర చేపట్టిన నాయకులకు ఘనస్వాగతం

<ins>*నార్కట్‌పల్లి, జులై 11 ప్రభాతవార్త*</ins>

ఇటీవలి జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మెదక్ నియోజకవర్గంలో మాధవనేని రఘునందన్ రావును ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించినందుకు కృతజ్ఞతగా బెజవాడ అమ్మవారికి మొక్కు చెల్లించుకోడానికి రఘునందన్ రావు ముఖ్య అనుచరుడు రాచమల్ల సంతోష్ గౌడ్ మెదక్ నుండి విజయవాడ కనకదుర్గ అమ్మవారి దేవస్థాణం వరకు చేపట్టిన పాదయాత్ర గురువారం నార్కట్‌పల్లి మండల కేంద్రానికి చేరుకున్న నేపథ్యంలో మండల బిజెపి నాయకులు వారికి ఘన స్వాగతం పలికారు. శాలువాలతో వారిని సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొరివి శంకర్, జిల్లా ఓబిసి మోర్చా ఉపాధ్యక్షుడు మునుకుంట్ల గణేష్, జిల్లా నాయకులు నడింపల్లి శ్రవణ్ కుమార్, మేడబోయిన శ్రీనివాస్ యాదవ్, మండల నాయకులు చిరుమర్తి వెంకన్న, నోముల నాగరాజు, పంజాల నాగరాజు, జమండ్ల నవీన్ రెడ్డి, పాలకూరి రమేష్, జినుకల లింగస్వామి, పానుగుల్ల శివ, అంతటి రవి, ఏర్పుల పరమేష్, బొల్లెద్దు రామలింగం, ఉండ్రాతి అంజి, నీలం శివరాం, దేశగాని శ్రీధర్, బైరబోయిన ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






# మాజి జడ్పీ చైర్మన్‌కు ఘనసన్మానం

<ins>*నార్కట్‌పల్లి, జులై 11 ప్రభాతవార్త*</ins>



5 సంవత్సరాలు నిబద్ధతో ప్రజా సేవ చేసి ఇటీవలి తన పదవీ కాలం పూర్తి చేసుకున్న నల్లగొండ జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డికి గురువారం షాపల్లి మాజి సర్పంచ్ కర్నాటి ఉపేందర్ నల్లగొండలోని తన నివాసంలో శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఆయన వెంట స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వివిఎం పాఠశాల ప్రారంభోత్సవం

<ins>*నార్కట్‌పల్లి, జులై 11 ప్రభాతవార్త*</ins>



నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం ఉన్నత విద్యాప్రమాణాలతో కూడిన విద్యను పేద ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఉద్దీపన కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ విద్యాప్రమాణాలతో పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించేందుకు నకిరేకల్ పట్టణంలోని వాసవి నగర్ వాసవి కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిఎం పాఠశాల భవనాన్ని నేడు ప్రారంభించనున్న సందర్భంగా మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కోడింగ్ రంగంలో అవకాశాలపై అవగాహన

<ins>*నార్కట్‌పల్లి, జులై 11 ప్రభాతవార్త*</ins>



మెడికల్ కోడింగ్ రంగంలో అద్భుతమైన ఉపాధి అవకాశాల ఉన్నాయని, విద్యార్థులు తమ నైపుణ్యాలను పె ంచుకుని ఆ రంగంలో వచ్చే అవకాశాలను అంది పుచ్చుకుని అభివృద్ధి చెందాలని త్ర ఎక్స్ సంస్థ హైద్రాబాదు ప్రతి నిధులు మహాత్మాగాంధి విశ్వవిద్యాలయ విద్యార్థులతో అన్నారు. గురువారం విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల మరియు టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ కోడింగ్‌లో ఉపాధి అవకాశాలపై నిర్వహించిన అవగాహన కార్య క్రమంలో విద్యార్థులకు తెలిపారు. రెండు విడతలుగా జరిగిన ఈ కార్యక్రమంలో మోదటగా జీవశాస్త్ర విద్యార్థులకు అనంతరం రసాయన శాస్త్ర విద్యార్థు లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా॥కె.ప్రేమ్‌సాగర్ అధ్యక్షత వహించగా రామచందర్ గౌడ్, డా॥శ్రావ్య, డా॥స్వామి, డా॥శ్రీను, సమరీన్ కాజ్మీ, వాగ్దేవి, డా॥ఇందిరా తదితర అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజకీయ నాయకుడిగా కాకుండా ప్రజా సేవడిగా పనిచేస్తా

## -మిర్యాలగూడని అదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, జూలై 11 ప్రభాతవార్త*



స్వచ్ఛ మిర్యాలగూడ సాధన కొరకు మీ అందరి సహకారంతో మీ అందరిలో తానుకడినై మీరిచ్చిన అవకాశాన్ని రాజకీయ నాయకుడిగాకాకుండా ప్రజా సేవకుడుగా మిర్యాలగూడ అభివృద్ధి కొరకు పనిచేస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు.వచ్చే అగస్టు 15 నాటికి మిర్యాలగూడ పట్టణాన్ని చెత్త రహిత, పారిశుద్ధ స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహణలో భాగంగా గురువారం పలు స్వచ్ఛంద సంస్థల అధ్వర్యంలో స్థానిక ప్రాంతీయ అసుపత్రి నుండి పట్టణ పారిశుద్ధ్య స్వచ్ఛంద కార్యక్రమాన్ని చేపట్టారు.అందులో భాగంగా పట్టణంలోని 12 వార్డుల్లో ఈ కార్యక్రమం ప్రజా చైతన్యంతో నిర్వహిస్తున్నందున ప్రతి ఒక్కరూ అయా వార్డుల్లోస్వచ్ఛందంగా స్వచ్ఛత మిర్యాలగూడ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని అదర్శంతమైన పారిశుద్ధ్య స్వచ్ఛసేవలో తీర్చిదిద్దేందుకు ప్రస్తుతం పట్టణంలో జరిగే ఈ కార్యక్రమం రోల్మోడల్గా చేపడుతున్నట్లు అయన తెలిపారు. పట్టణ పారిశుద్ధ్య స్వచ్ఛంత కార్యక్రమంలో తాను సైతం పారిశుద్ధ్య కార్మికులతో కలిసి పాల్గొని మురికి కాలువలు శుభ్రం చేశారు.స్వచ్ఛ పట్టణ పారిశుద్ధ్య కార్యక్రమంలో ప్రజలు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొని పలువురికి స్ఫూర్తినియ్యాలన్నారు. 'నేను..నా మిర్యాలగూడ' అనే నినాదంతో చేపట్టే ఈ కార్యక్రమంలో ప్రస్తుత వర్షాకాల సీజన్లో అంటువ్యాధుల బారి నుండి ప్రజలను కాపాడేందుకు ప్రజా బాటస్వమితో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అందరూ స్వచ్ఛందంగా సహకరించాలన్నారు. మిర్యాలగూడ పట్టణంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలందరూ సామాజిక బాధ్యతతో వ్యవహరించి, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం, సామాజిక న్యాయంలో ముందుండేలా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన స్వచ్ఛంద సంస్థలు, వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్డీఓ శ్రీనివాస్రావు, డిఎస్పి రాజశేఖర్రాజు, కమిషనర్ యూసుఫ్, డిప్యూటి డిఎంహెచ్ఓ కేసా రవి, తహశీల్దార్ హరిబాబు, ఎంఇఓ బాలాజీనాయక్, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి, కౌన్సిలర్లు నిరంజన్రెడ్డి, దేశిడి శేఖర్రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, రుణాల్రెడ్డి, రవినాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులునూకల వేణుగోపాల్రెడ్డి, గాయం ఉపేందర్రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, అర్జున్, పొదిల శ్రీనివాస్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పొదిల వెంకన్నయాదవ్, డిసిసి జిల్లా ప్రధానకార్యదర్శి బాలు, మాజీ ఎంపిటిసి బెజ్జం సాయి, సారెడ్డి శంకర్రెడ్డి, రైస్మిల్లర్లు బోగవెల్లి వెంకటరమణచౌదరి, వైద్య, అరోగ్య,పోలీస్,రెవిన్యూ, మున్సిపల్ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు పూర్తిగా విఫలమైంది, మాజీ మంత్రి

*ఆలేరు ప్రభాతవార్త:*



కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు మండిపడ్డారు.. గురువారం పట్టణంలో మాజీ మంత్రి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని, స్తానిక వైఎస్సాఎన్ గార్డెన్లో ఎండీ సలీం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం తప్ప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏడు నెలలు గడిచిన అమలు చేయకుండా కాంగ్రెస్ కాలక్షేపం చేస్తుందని, ప్రతినెల మహిళలకు రెండు వేలు, ఇస్తామని, గ్యాస్ సిలిండర్ రూ.500కే ఇస్తామని, రైతులకు ప్రతి ఏటా 15వేలు పంట పెట్టుబడి సాయం, కూలీలకు 12 వేలు, 18 ఏళ్ల వయసు నిండిన అమ్మాయిలకు స్కూటీలు ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ అమలులో మాత్రం అతిగతి లేదని ధ్వజమెత్తారు. ఎన్నికల్లో ఆలేరు రెవెన్యూ డివిజన్ విషయంపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇచ్చిన హామీ స్పందించి, రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, గుంటి మధుసూదన్, ఇస్తరి, అరె రాములు, జూకంటి ఉప్పలయ్య, భోగ సంతోష్, కందుల శ్రీకాంత్, పత్తి వెంకటేష్, దయాన్యల సంపత్, గిరిరాజు, వెంకన్న, పసుపునూరి వీరేశం, గుజ్జు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు కదలాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

*భువనగిరి ప్రభాతవార్త:*



అన్ని శాఖల సమన్వయంతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా క్షేత్రస్థాయిలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్న చిన్న విషయాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే ఆదేశించారు. గురువారం కలెక్టరేటు సమావేశ మందిరంలో మండల స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమీషనర్లు, వైద్య అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు, ఏఎన్ఎంలు, హెల్త్ సూపర్వైజర్లతో ఆయన సీజనల్ వ్యాధుల ముందస్తు జాగ్రత్తలపై సమీక్షిస్తూ, మున్సిపాలిటీలు, గ్రామాలలో తోతట్టు ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, నిర్ణీత షెడ్యూలు ప్రకారం ఫాగింగ్ పనులు పకడ్బందీగా చేపట్టి దోమల నివారణకు కృషి చేయాలని తెలిపారు. దోమల నివారణకు ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలని ఆదేశించారు. వసతి గృహాలలో, పాఠశాలల్లో వ్యాధుల గురించి అవగాహన కలిగించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. వసతి గృహాలు పాఠశాలలో పరిరాలు పరిశుభ్రత ముఖ్యమని, పారిశుధ్య చర్యలపై జాగ్రత్తలు తీసుకోవాలని, మిషన్ భగీరథ మంచినీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీజనల్ వ్యాధుల అప్రమత్తత పట్ల కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని, జిల్లా పరిధిలో ఎక్కడైనా ఎపిడమిక్ సీజనల్ డీసీజ్ వచ్చినట్లయితే కంట్రోల్ రూమ్కు తెలియజేసే విధంగా ఫోన్ నెంబర్లు, గ్రామ పంచాయతీలలో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.




# ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు

*మోతె,11జులై,ప్రభాతవార్త:*



ఒక ప్రభుత్వ ఉద్యోగం సాధించడం కష్టమవుతున్న ఈ రోజుల్లో ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి యువకులకు ఆదర్శంగా నిలిచాడు మండల పరిధిలోని రావిపహాడ్ గ్రామానికి చెందిన అక్కినపల్లి సత్యచారి.ఇటీవల విడుదలైన జూనియర్ లెక్చరర్ ఫలితాలలో జువాలజీ సబ్జెకుల్లో రాష్ట్ర స్థాయిలో నాలుగో ర్యాంకు, మార్చి 2024 విడుదలైన గురుకుల జూనియర్ లెక్చరర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో 27వ ర్యాంకు, గురుకుల ఉపాధ్యాయ టిజిటి ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంకు సాధించారు. ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అక్కబావల ఆర్థిక సహకారంతో ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు సాధించానని ఆయన తెలిపారు. పేద విద్యార్థులకు తనవంతు సహాయ సహకారాలు చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, స్నేహితులు, బంధువులు ఆయనను అభినందించారు.

# డీజీపీ జితేందర్ని కలిసిన ప్రభుత్వ విఫ్ బీర్ల

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర డీపీజీగా జితేందర్ నియామకం కావడంతో గురువారం




డిజిపి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేసారు. శాలువా కప్పి హర్థిక శుభాకాంఒలు తెలిపారు. శాంతి భద్రతలనా కాపాడేందుకు పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని బీర్ల ఐలయ్య అన్నారు.

# ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ వైఫల్యం



కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గడ్డం వెంకట్‌రెడ్డి, గుండా నవీన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఏం అంజయ్య యాదవ్, శ్రీదేవి రెడ్డి, పాలకూరి నరేందర్ గౌడ్, బండారు ప్రసాద్, చల్లమల సీతారాంరెడ్డి, భవనం మధుసూదన్‌రెడ్డి, అశోక్ రెడ్డి, అమరేందర్‌రెడ్డి, జి సాయన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

***నల్లగొండ అర్బన్ జులై 11, ప్రభాతవార్త :***

రైతులకు ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వైఫల్యం చెందిందని బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి విమర్శించారు. బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని కలెక్టరేట్ వద్ద రైతు సత్యాగ్రహ దీక్షను చేపట్టారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు ఆరు మాసాలు గడుస్తున్న నెరవేర్చ లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేయడానికి కమిటీలను వేస్తుందే తప్ప అవి కార్యరూనం దాల్చడానికి కాదన్నారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, కౌలు రైతులకు వ్యవసాయ కూలీలకు కాంగ్రెస్ మెనిఫెస్టోలో పేర్కొన్న విదంగా ఆర్థిక తోడ్పాటు, పంటల భీమాను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు కిసాన్ మోర్చా రైతులకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యదర్శి సభ్యులు గోలీ మదుసూదన్ రెడ్డి,




## ఫుట్ బాల్ సబ్ జూనియర్ బాలికల జట్టుకు జెర్సీల పంపిణీ

***నల్లగొండ అర్బన్ జులై 11, ప్రభాతవార్త :***



ఈనెల 12 నుండి మూడు రోజుల పాటు మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తిలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలికల ఫుట్బాల్ టోర్నమెట్లో పాల్గొనబోతున్న జిల్లా జట్టు క్రీడాకారులకు పట్టణంలోని న్యూస్ పాఠశాల ఆడిటోరియంలో ఉమ్మడి జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ఛైర్మన్ గంట్ల అనంతరెడ్డి జెర్సిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచి క్రీడ ప్రతిభను కనబరిచి జట్టును విజయకేతనం ఎగరవేయాలని తెలిపారు. ఇట్టి జెర్సిలను ఫుట్బాల్ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బండారు ప్రసాద్ స్పాన్సర్ చేసినట్లు తెలిపారు. అమరజీవి ఒరుగంటి రాములు జ్ఞాపకార్థం ఫుట్బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ ఒరుగంటి శ్రీనివాస్ భగవద్గీతను స్టీల్ వాటర్ బాటిల్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఛైర్మన్ గంట్ల అనంతరెడ్డి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బండారు ప్రసాద్,ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ ఒరుగంటి శ్రీనివాస్, ఫుట్బాల్ కోచ్‌లు బాధ్యులు కందగట్ల దాస్, సుమిత, హుస్సేన్, కరుణాకర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**..ఐసిడిఎస్ సూపర్వైజర్లు జ్ఞానేశ్వరి, సుగుణ**



***చింతపల్లి,11జులై,ప్రభాతవార్త:***

అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్లు జ్ఞానేశ్వరి, సుగుణలు అన్నారు.గురువారం చింతపల్లి మండలం చౌలాతండా అంగన్వాడీ కేంద్రంలో జ్ఞానేశ్వరి ఆధ్వర్యంలో,అదేవిదంగా చింత పల్లి అంగన్వాడీ నాలుగులో సుగుణ ఆధ్వర్యంలో పల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణిలు, బాలింతలు,పిల్లలు అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. గర్భిణిలు, బాలింతలు అంగన్వాడీ కేంద్రంలోనే భోజనం చేయాలన్నారు.3నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలు అంగన్వాడీ కేంద్రాల్లో విద్యను అభ్యసించడం వల్ల ఆటపాటలతో కూడిన విద్యాభ్యాసం,మంచి అలవాట్లు ,సంభాషణ వంటి కార్యక్రమాల ద్వారా పిల్లలకు సామాజిక అవగాహన కలుగుతుందన్నారు. స్థానికంగా దొరికే కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, చిరు ధాన్యాలను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పుష్పలత,పద్మావతి,ఆయా లక్ష్మి,పుల్లమ్మ,తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.

## చిత్రీయాలలో 13న ఉచిత వైద్య శిబిరం

**లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ**

***దేవరకొండ, జులై 11, ప్రభాతవార్త:***



లయన్స్‌క్లబ్ ఆఫ్ దేవరకొండ పర్యవేక్షణలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ తెలిపారు.ఈనెల 13న చిత్రియాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యశోద హాస్పిటల్ మలక్‌పేట ఆధ్వర్యంలో కీర్తిశేషులు జాల వెంకట్‌రెడ్డి, అండాలమ్మ జ్ఞాపకార్థం కుమారులు జాల నరసింహారెడ్డి, జాల తిలక్‌రెడ్డిల ఆర్థికసాయంతో ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అన్ని రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తారని తెలిపారు. సమీప గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో గురువారం తెలిపారు.

## విశ్వకర్మ మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా సిరిగిద్దె విఠలాచారి

***దేవరకొండ, జులై 11, ప్రభాతవార్త:***



అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా సిరిగిద్దె విఠలాచారి నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథచారి నిర్ణయం తీసుకొని విఠలాచారికి బాధ్యతలు అప్పగించార. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేసినట్లు విఠలాచారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా విఠలాచారి మాట్లాడుతూ విశ్వర్మ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి సంక్షేమం, అభివృద్ధికి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల నుంచి లబ్ది పొందడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే ఐక్యత సంఘం అభివృద్ధికి పాటుపడుతానని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తల్లోజు చెన్నయ్య చారి, అధ్యక్షులు కౌలే జగన్నాథచారి, ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, కోశాధికారి ఆవంచి మురళిచారి, అధికార ప్రతనిధి పడాల సతీష్‌చారి, ఉపాధ్యక్షుడు కాసోజు శ్రీనివాసచారి, లీగల్ అడ్వైజర్ పగిడోజు భాస్కరచారి, యువజన నాయకుడు కౌలే అభిషేక్, మహిళా రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు పట్నాల సావిత్రి, ఉపాధ్యక్షురాలు అశ్విని, కార్యదర్శి ఇందిర, జిల్లా నియోజకవర్గ నాయకులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సమగ్ర కులగణన సాధన యాత్ర జయప్రదం చేయాలి

***చిట్యాల, జులై 11, ప్రభాతవార్త:***

బిసి కులగణన ఆవశ్యకతను సమాజానికి తెలియజెప్పేందుకు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి 17 వరకు ఉమ్మడి పది జిల్లాలలో సాగే సమగ్ర కులగణన సాధన యాత్రకు మద్దతు ప్రకటిస్తున్నట్లు సిక్లిగర్ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షసాధకులు సర్దార్ బహదూర్ సింగ్ సిక్లీగర్ తెలిపారు. ఈ యాత్రను బిసిలందరూ ఐక్యమత్యంతో విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గ్రామంలో ఫించన్లు అందించాలి

***చింతపల్లి,11జులై,ప్రభాతవార్త:***

చింతపల్లి మండలం హరిజనపురం గ్రామంలో వితంతు, వికలాంగుల, వృద్ధాప్య ఫించన్లు ప్రతి నెల గ్రామంలోనే సకాలంలో పంపిణి చేయాలని గురువారం ప్రజావాణి కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మాలవత్ పద్మకు ఫించన్ లబ్దిదారులు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. హరిజనాపురం గ్రామ పరిధిలో వితంతు,వికలాంగుల,వృద్ధాప్య పెన్షన్ లబ్దిదారులు 69మంది ఉన్నామని,ప్రతి నెల గడియ గౌరారం వెళ్లి తీసుకు కోవడంలో వికలాంగులు,వృద్దులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.బిపిఎం ప్రతి నెలలో ఒకరోజు తమ గ్రామానికి వచ్చి ఫించన్లు పంపిణి చేయాలని కోరారు.వినతి పత్రం అందజేసినవారిలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కంబాలపల్లి శేఖర్,మాజి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు చెట్టిపల్లి చిరంజీవి, కంబాలపల్లి యాదగిరి, సప్పిడి వినోద్,ఇరిగి నరేష్,ఎర్ర కార్తీక్,జిల్లా క్రాంతికుమార్,తదితరులు ఉన్నారు.



## భవిత కేంద్రానికి వీల్ చైర్ అందజేత

***చిట్యాల, జులై 11, ప్రభాతవార్త:***



రోటరీ క్లబ్ చిట్యాల అధ్యక్షుడు గుండెబోయిన సైదులు, భువనగిరి జోన్ ॥ ప్రసిడెంట్ వై.బుచ్చిరెడ్డి సహకారంతో గురువారం భవిత సెంటర్‌కు వీల్ చైర్‌ను అందజేశారు. భవిత కేంద్రానికి భవిష్యత్తులో కూడా సహకరిస్తామని ఆయన ఈ సందర్భంగా అన్నారు. భవిత కేంద్ర నిర్వాహకులు రోటరీ క్లబ్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు కమలాపల్లి సత్యనారాయణ, ఎడ్ల శ్రీశైలం, కసిరెడ్డి రాజు, భవిత సెంటర్ ఉపాధ్యాయురాలు ఆవుల గీత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఏ.సత్తయ్య, ఉపాధ్యాయులు బాదం బిక్షపతి, సుధాకర్‌రెడ్డి, విజయలక్ష్మి, సిఆర్‌పిలు ప్రవల్లిక, జాన్, సరిత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు

## -డిఎస్‌ఓ వెంకటేశ్వర్‌రావు



*మిర్యాలగూడ, జూలై 11 ప్రభాతవార్త*

రేషన్ డీలర్లు రేషన్ బియ్యంపై అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్ఓ వెంకటేశ్వర్‌రావు హెచ్చరించారు. గురువారం పట్టణంలోని బియ్యం సరఫరా చేసే ఎంఎల్ఎస్ పాయింట్‌ను, పలురేషన్ దుకాణాలను అకస్మికంగా తనిఖీ చేశారు. షాప్ నెంబర్-17లో బియ్యం నిల్వలు 10 క్వింటాళ్లు తక్కువగా తేడా ఉండడంతో డీలర్ నిర్మలపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగాఅయన మాట్లాడుతూ రేషన్ బియ్యాన్ని పక్కాదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా కార్డుదారులు రేషన్ బియ్యం డీలర్, ఇతరులకు విక్రయిస్తే రేషన్ కార్డులను రద్దు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ డిఎం నాగేశ్వర్‌రావు, సివిల్ సప్లయ్ డిటిలుజావిద్, జ్యోతి, లింగస్వామి, అర్ఐ సురేందర్‌సింగ్‌లున్నారు.

# ప్రభుత్వ విద్య బలోపేతమే కాంగ్రెస్ లక్ష్యం

## ఎమ్మెల్యే బిఎల్‌అర్

*మిర్యాలగూడ, జూలై 11 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం గురుకుల పాఠశాలల ద్వారా కార్పొరేట్‌స్థాయి విద్యనందిస్తుందని, పేద విద్యార్థులు వాటినిసద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) అన్నారు. గురువారం అడవిదేవులపల్లి మండలంలో నూతనంగా నిర్మించిన కస్తూర్బాగాంధీ గురుకుల బాలికల పాఠశాలను నల్లగొండ ఎంపి కుందూరు రఘువీర్‌రెడ్డితో కలిసి ప్రారంభించి మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ పాఠశాలలను అదరించాలని కోరారు. అనంతరం పాఠశాల అవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, ఎంఇఓ బాలాజీనాయక్, అర్ఐ శ్యామ్ తదితరులుపాల్గొన్నారు.

# పోలీస్ చర్యను నిరసిస్తూ న్యాయవాదులు విధుల బహిష్కరణ

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 11 ప్రభాతవార్త*



సిద్దిపేట బార్ అసోసియేషన్ సీనియర్ సభ్యులు, న్యాయవాది ఎన్.రవికుమార్ పట్ల సిద్దిపేట టుటౌన్ ఏఎస్ఐ ఉమారెడ్డి, సిఐలు దురుసుగా ప్రవర్తించి ఆయనపై చేయి చేసుకున్న తీరును తీవ్రంగా నిరసిస్తూ హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ము ందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదుల పట్ల పోలీసులు ప్రవర్తిస్తున్న విధానం ఆ క్షేపణీయంగా ఉందని, రాజ్యాంగ నిబంధనలకు విరుద్దంగా పోలీసులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం అప్రజాస్వామికం అన్నారు. ఇలాగే ప్రవర్తిస్తే న్యాయ వాదుల సత్తా ఏమిటో రాష్ట్రవ్యాప్తంగా తెలియజేస్తామన్నారు. పోలీసుల తీరుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా మరో రెండు రోజులు విదులను బహిష్కరించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. న్యాయవాది పట్ల దురుసుగా ప్రవర్తించిన సిఐ, ఏఎస్ఐలపై వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకొని వారిని విధుల నుండి తప్పించాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల వీరయ్యయాదవ్, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, నట్టె సత్యనారాయణ, విజికె.మూర్తి, చెనగాని యాదగిరి, నగేష్‌రాథోడ్, కుక్కడపు సైదులు, లతీఫ్, అంజయ్య, యాదగిరి, సురేష్, శంకర్‌నాయక్, గోపినాద్, వెంకటేష్ ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న బాల్య మిత్రులు

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి వరకు చదువుకున్న 1999-2000 బ్యాచ్ స్టూడెంట్స్ తన స్నేహితుని కూతురు వివాహానికి ఆర్థిక సహాయం అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన కోట సురేష్ 15 సంవత్సరాల క్రితం ప్రమాదవశాత్తు యాక్సిడంఎట్‌లో మరణించడంతో ఆ తర్వాత అతని భార్య కూడా చనిపోయింది. గురువారం అతని కుమార్తె కోట శ్రావణి వివాహానికి పూర్వ విద్యార్థులు తమ వంతు సహాయంగా రూ.40వేల విలువ గల బంగారాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జ్ఞాపకార్థం చిన్న సహాయం చేయడం తమకు సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు షేక్ బురాన్, ఏ.ఆంజనేయులు, గోనె మధు, కే.ఉపేంద్ర చారి, ఎస్.రఘు, కే.లక్ష్మీనారాయణ, జంగిటి శ్రీనివాస్, ఏ.బాలరాజు, ఏ.శ్రీనివాస్, బి.రవి, ఎండి.అక్బర్, బీ.జహంగీర్, ఏ.సైదులు, బి.రవీందర్, డి.శ్రీనివాస్, ఏ.బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఒకేసారి రూ.2 లక్షలు రుణమాఫీ చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 11 ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత ్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం రైతులకు ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో తంగెళ్ల వెంకటచంద్ర అధ్యక్షతన జరిగిన మండల కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మా ట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 7 నెలలు అవుతున్నా విధి విధానాల పేరిట రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బ ులు జమ చేయకుండా జాప్యం చే యడం అన్యాయమన్నారు. ఖరీఫ్ సీజన్‌లో మొదటి విడత రూ.7,500లు రైతు భరోసా నగదును వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. ఖరీఫ్ సీజ న్ మొదలైతుంది కాబట్టి రైతులకు ఆ మొత్తం విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసేందుకు ఆర్థికంగా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, వట్టెపు సైదులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, పాశం వెంకటనారాయణ, చింతకుంట్ల వీరయ ్య, రాములు, భిక్షం, వెంకటరెడ్డి, వెంకటయ్య, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా సుబ్రహ్మణ్యస్వామి సన్నిధిన సహస్రనామ అర్చనలు

*మేళ్లచెరువు జూలై 11 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం పంచమి సందర్భంగా శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి వారికి ఆరాధనలు, సహస్రనామ అర ్చనలు, పారాయణములు, అభిషేకములు, హారతులు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. పంచమి, షష్టి రోజుల్లో సుబ్రహ్మణ్యస్వామి ఆరాధన వల్ల నాగదోష నివారణ, సంతానప్రాప్తి, సకల శుభాలు చేకూరుతాయని వేద పండితులు, ఆలయ అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, భానుకిరణ్‌శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతతో డయేరియా నివారణ

## పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

*మేళ్లచెరువు జూలై 11 ప్రభాతవార్త*

స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో గురువారం జరిగిన మండలస్థాయి సమావేశంలో మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత, పుర వీధుల పరిశుభ్రత, ఇంటి పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత వల్ల డయేరియాను నివారించవచ్చున్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల, విష జ ్వరాలు, పలు అనారోగ్యాలు సోకకుండా ఉండేందుకుగాను, ముఖ్యంగా దోమలను నివారించాలని, మురికి నీటిని వెంటనే తొలగించాలని కోరారు. వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పరిశుభ్రత గురించి ప్రజలకు వివరించాలని, ప్రోత్స హించాలని కోరారు. ఈ సమావేశంలో అన్ని గ్రామాల వైద్యసిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాజమాన్య పద్ధతులను పాటిస్తే పత్తిలో అదిక దిగుబడులు

*మేళ్లచెరువు జూలై 11 ప్రభాతవార్త*

మండలంలోని వేపలమాదారంలో గురువారం జరిగిన రైతుల సమావేశంలో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాసగౌడ్ మాట్లాడుతూ పత్తి సాగులో యాజమాన్య పద్ధతులు పాటిస్తే నాణ్యమైన అధిక దిగుబడులను పొందవచ ్చని అన్నారు. రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని తగ్గించాలన్నారు. నాణ్యమైన పత్తి విత్తనాలు ఎంపిక చేసుకోవాలని, విత ్తనాలను శుభ్రం చేయాలని కోరారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులను సాధించాలన్నారు. ప్రతినిత్యం వ్యవసాయశాఖ సిబ్బంది అందుబాటులో ఉంటామని, ఎప్పటికపుడు వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలు పాటించాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సిబ్బంది, అదిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# మేళ్లచెరువులో 50 క్వింటాళ్లు అక్రమ రేషన్ బియ్యం సీజ్

*మేళ్లచెరువు జూలై 11 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్లచెరువులో గురువారం చాగంరెడ్డి కోటిరెడ్డి ఇంట్లో 50 క్వింటాళ్లు అక్రమ రేషన్ బియ్యంను సీజ్ చేసి కేసు నమోదు చేశామని ఎస్ఐ పరమే ష్ తెలిపారు. కందిబండలో షేక్ జాన్‌బి వద్ద 3 క్వింటాళ్ల 50 కేజీల అ క్రమ రేషన్ బియ ్యంను సీజ్ చేసి కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

# విధులు బహిష్కరించిన న్యాయవాదులు



**రామన్నపేట, జూలై11 ప్రభాతవార్త**

సిద్దిపేటలో న్యాయవాది రవికుమార్‌పై పోలీస్ స్టేషన్‌లో జరిగిన దాడికి నిరసనగా గురువారం రామన్నపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.డి మజీద్ మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ స్టేషన్‌లో న్యాయవాది రవికుమార్‌పై ఏ.ఎస్.ఐ అకారణంగా దాడి చేసి తీవ్రంగా గాయపరచడం ఖండించదగిన విషయమని, న్యాయవాదులకు కేంద్రం ప్రత్యేక రక్షణ చట్టాన్ని రూపొందించాలని కోరారు. న్యాయవాదులపై రోజురోజుకు జరుగుతున్న దాడులను అరికట్టడానికి వారి రక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, అనంతరం దాడులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసనను తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కేమ రామదాసు, ఉయ్యాల హనుమంతుగౌడ్, ఉపాధ్యక్షులు లింగయ్య, సత్తయ్య, శ్రవణ్‌కుమార్, కోశాధికారి మామిడి వెంకట్‌రెడ్డి, సీనియర్ న్యాయవాదులు పాల్వంచ జగతయ్య, బర్ల డేవిడ్, నకిరెకంటి మొగులయ్య, యాదాసు యాదయ్య, బాలరాజు, దినేష్, స్వామి, రోసి, అజీజ్ పాల్గొన్నారు.

### వార్త కథనానికి స్పందించిన అధికారులు

## ప్రాథమిక ఆరోగ్యం కేంద్రాన్ని శుభ్రం చేయించిన అధికారులు

**పెన్‌పహాడ్,11జులై,ప్రభాతవార్త:**






వార్త జాతీయ దిన పత్రికలో బుధవారం ప్రచురితమైన "అడవిని తలపిస్తున్న ఆసుపత్రి" అనే కథనానికి జిల్లా ఆరోగ్య ఇమ్యూనిటీ అధికారి వెంకటరవణ,ఎంపిడివో జె.వెంకటేశ్వర్‌రావులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గత రెండు రోజులుగా సందర్శించి హాస్పిట్ ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను ,గతంలో నేలకూలిన వృక్షాల కొమ్మలను ఉపాధిహామీ కూలీలతో తొలగించి ఆసుపత్రి ఆవరణను శుభ్రం చేయించారు.దీంతోఈ కథనం అందించిన వార్త పత్రికకు పలువురు రోగులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్రవంతి, ఎపివో రవి,టిఏ ఏకస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ జ్యోతి,ఆరోగ్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ నియంత్రణ పాటించాలి

### మండల వైద్యాధికారి కీసర అశ్రిత

**నూతనకల్,11జులై,ప్రభాతవార్త:**




కుటుంబ నియంత్రణను ప్రతి ఒక్కరూ పాటించాలని మండల వైద్యాధికారి కీసర అశ్రిత రెడ్డి అన్నారు.గురువారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ ప్రజలకు కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనాభా పెరుగుదలను అరికట్టాలంటే కుటుంబ నియంత్రణ పద్దతులను పాటించాలని,జనాభా పెరిగినట్లయితే కుటుంబంలో అనేక సమస్యలు ఏర్పడతాయని అన్నారు.ఇద్దరు వద్దు ఒక్కరు ముద్దు అనే నినాదంతో ముందుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ తారమ్మ, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహా ఆవిష్కరణ

### మండల వైద్యాధికారి కీసర అశ్రిత

**నూతనకల్,11జులై,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు మిరియాల వెంకట్ తన తండ్రి మిర్యాల లింగయ్య విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు. మిర్యాల లింగయ్య సంవత్సరీకం సందర్భంగా ఆయన కుమారడు వెంకట్ తన తండ్రిపై ఉన్న ప్రేమతో విగ్రహాన్ని తయారు చేయించి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొణుకునూరి సైదులుగౌడ్,జిల్లా నాయకులు రేటినేని శ్రీనివాస్‌రావు, గుడ్ల వెంకన్న, కిషన్‌రావు, కుంట్ల చంద్రారెడ్డి,పాల్వాయి పరశురాములు,గంగాధరి శ్రీధర్,జటంగి గణేష్‌యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

**పెన్‌పహాడ్,11జులై,ప్రభాతవార్త:**



ప్రపంచ జనాభా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో గ్రామంలో ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ భారత దేశ జనాభా ప్రపంచంలోనే 2వ స్థానంలో ఉందని అన్నారు.అధిక జనాభాను నియంత్రించాలంటే కుటుంబ నియంత్రణ పాటించి దేశ ప్రగతికి పునాదులు వేయాలన్నారు.ఒక్కరు ముద్దు ఇద్దరు వద్దు అనే నినాదాన్ని పాటించాలని సూచించారు.అంటు వ్యాధులు ప్రబలకుండా పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధులు సోకకుండా చూసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ అనంతలక్ష్మి, సిహెచ్ఓ సునంద,హెచ్ఈవో శ్రీనివాస్,హెచ్ఏ వెంకటరమణ,ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు,ఆరోగ్య కేంద్రం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవంపై అవగాహన ర్యాలీ

**మోతె,11జులై,ప్రభాతవార్త:**

ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ బిందు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జులై 11వ తేదీన ప్రపంయ జనాభా దినోత్సవం పాటిస్తారని , జనాభా నియంత్రణకు కాన్పు కాన్పుకు మధ్య దూరం ఉండాలని, కొన్ని పద్దతులు పాటించాలని అన్నారు.జనాభా పెరగడం వల్ల కలిగే దుష్పరిణామాలను ఆమె వివరించారు.జనాభాను అరికట్టడంలో ఆరోగ్యశాఖ ఎంతో కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కమలమ్మ,ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.






## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి

### మండల విద్యాధికారి గోపాల్‌రావు

**మోతె,11జులై,ప్రభాతవార్త:**



ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయులు సమాజ సహకారం తీసుకొని పాఠశాలను అబివృద్ధి పరుచుకోవాలని మండల విద్యాధికారి గోపాల్‌రావు అన్నారు.గురువారం మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో దశాబ్ద కాలంపాటు ప్రధానోపాధ్యాయులుగా పని చేసిన సత్యనారాయణరెడ్డి వీడ్కోలు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నరసింహాపురం పాఠశాల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు.దాతల సహకారంతో సత్యనారాయణరెడ్డి చేసిన అభివృద్ధిని గుర్తిస్తూ ప్రభుత్వ ఉపాధ్యాయులందరూ సమాజ సహకారం తీసుకొని పాఠశాలలకు అవసరమైన భౌతిక వస్తువులను కల్పించుకోవాల్సి ఉందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగెం వీరయ్య,ఉపాధ్యాయులు అంజయ్య,రవీందర్,వెంకటయ్య, సూర్య నారాయణ,కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు బక్కయ్య,పూర్ణ,అంగన్వాడీ టీచర్ లావణ్య ,బొల్లం లింగయ్య, విద్యాసాగర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, బొల్లం సైదులు, సోమేశ్వర్‌రావు, రామారావు,జానీ,ఉపేందర్ ,శ్రీను ,తదితరులు పాల్గొన్నారు.

## గోరింటాకు అందంతోపాటు ఆరోగ్యానికి మేలు

**హుజూర్‌నగర్‌రూరల్ జూలై 11 ప్రభాతవార్త**




గోరింటాకు అందంతోపాటు ఆరోగ్యానికి మేలు చేస్తుందని హుజూర్‌నగర్ మండల ఏపిఎం స్వరూపరాణి అన్నారు. గురువారం మండలపరిధిలోని గోపాలపురం గ్రామంలో విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గోరింటాకు డేను మహిళలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోరింటాకు పెట్టుకోవడం ద్వారా వర్షాకాలంలో వచ్చే చర్మ వ్యాధులు దరిచేరవన్నారు. మన ఆచార సాంప్రదాయాలను పాటిస్తూ నేటి సమాజంలో మహిళలకు, యువతకు ప్రకృతి సంపద అయిన గోరింటాకు యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలని అన్నారు. విన్నపం ఒక పోరాటం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు చీకూరి లీలావతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆషాఢమాసంలో ఒకరోజును గోరింటాకు డేగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ మహిళలు గోరింటాకును పెట్టుకొని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పరిమళారాణి, సుజాత, విజయ, రమాదేవి, సంధ్య, గిరిజ, లక్ష్మి, అంజమ్మ, పుష్ప, అరుణ, ఆశ, గురవమ్మ, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జనాభా నియంత్రణపై ప్రతి ఒక్కరూ ఆలోచించాలి

## పిహెచ్‌సి వైద్యాధికారి విజయ్

మోటకొండూర్ ప్రభాతవార్త:

అధిక జనాభా అభివృద్ధికి ఆటంకం అని జనాభా నియంత్రణపై ప్రతి ఒక్కరు ఆలోచించాలని మోటకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విజయ్ అన్నారు. ఆయన గురువారం మండల కేంద్రంలో ప్రపంచ జనాభ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించి అనంతరం మాట్లాడుతూ.. జనాభా పెరుగుతుంది వనరులు తరుగుతున్నాయని, చిన్న కుటుంబం, చింతలేని కుటుంబం, ఆరోగ్యమే మహాభాగ్యం, ఆరోగ్యంగా జీవించు ఆదాయాన్ని పెంచు పలు సందేశాలతో ప్రజలను చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింహా, దేవవర కృష్ణారెడ్డి, భాగ్యమ్మ, సుగుణలు,



సుధారాణి, మమత, సందీప్, సురేష్, ఆశ కార్యకర్తలు మమత, కవిత, మహాలక్ష్మి, ఐలమ్మ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## వారాంతపు సెలవులు ప్రకటించాలి

## అధికారుల వేధింపులు ఆపాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు వారాంతపు సెలవులు ఇవ్వాలని, అధికారుల వేధింపులు ఆపాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో గురువారం భువనగిరి మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ కాంటాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వయసు పైబడి వెళ్లిపోయిన కార్మికులకు పీఎఫ్ చెల్లించి



పెన్షన్ ఇవ్వాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మయ కృష్ణ, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఉదరి రామచందర్, లక్ష్మీనారాయణ, బట్టు కొండయ్య, వరమ్మ, సునీత, రేణుక, అనిత, సుశీల, శ్యామల, రాణీ, కృష్ణమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలోని మెయిన్ రోడ్ గుంతలతో అవస్థలు

## పేపర్ పడవలు వేసి నిరసన వ్యక్తం చేసిన బీజేపీ కార్యకర్తలు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట పట్టణంలో పాత గుట్ట, యాదగిరి పల్లి వెళ్లేటువంటి మెయిన్ రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది. భారీ గుంతలు ఏర్పడ్డాయి. గత ప్రభుత్వం గానీ ఈ ప్రభుత్వం గానీ ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. అధికారులకు ఇట్టి సమస్యపైన బీజేపీ కార్యకర్తలు ఫిర్యాదు చేసినా కూడా ఎలాంటి స్పందన లేకపోవడం వల్ల యాదగిరిగుట్ట బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో యాదగిరిపల్లిలో ఉన్నటువంటి మెయిన్ రోడ్డులో గుంతలలో పేపర్ పడవలు వేసి బీజేపీ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. పడవలు వేసి బీజేపీ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి స్థానికంగా ఉన్నటువంటి రోడ్లను అభివృద్ధి చేసి ప్రమాదాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు నరేష్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు బుచ్చిబాబు, ఉపాధ్యక్షులు అజయ్, ప్రధాన కార్యదర్శి సురేష్, ఆలేటి కర్ణ, పగిడిపల్లి రాము, శివరాత్రి శ్రీశైలం, సుధగని శివ, కర్రే శ్యామ్, కాలూరి విజయ్, సన్నీ, భీమగాని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విచక్షరణారహితంగా దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

## స్పందన లేకుండా ఆమరణ నిరాహార దీక్ష తప్పదు

## -బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కారే వెంకటయ్య

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కారే వెంకటయ్య మీడియాతో మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట బస్టాండ్ దగ్గర తెలంగాణ తల్లి విగ్రహం పక్కన కొంతమంది కాంగ్రెస్ నాయకులు డబ్బులు తీసుకొని అక్రమ డబ్బాలు వేపిస్తూ విగ్రహానికి అడ్డుగా వేస్తున్నారని తెలిసి యాదగిరిగుట్టలో రూములను నడిపేవారు మాట్లాడితే వారిపై కాంగ్రెస్ పార్టీకి చెందినవారు పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ చేయడంతో పోలీసులు విచక్షణారహితంగా దాడి చేశారని, ఈ సంఘటనపై డీసీపీ, ఏసీబీ వాళ్లకు మేము ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు కొట్టినటువారిపై ఎస్ఐపై గాని, కానిస్టేబుల్‌పై గాని ఎటువంటి చర్యలు తీసుకోలేదు అన్నారు. ఇప్పటికైనా ఒక వారం రోజులు సమయంలో యాదగిరిగుట్ట సీఐ, ఎస్ఐ కానిస్టేబుల్ ఎవరైతే ఈ సంఘటనలో బాధ్యులుగా ఉన్నారో వారిని సస్పెండ్ చేయాలని అన్నారు. అదేవిధంగా అక్రమంగా రోడ్డుకి ఇరువైపులా వేసినటువంటి డబ్బాలను తీసివేయాలని అన్నారు. తీసివేయని పక్షంలో వారం రోజుల తర్వాత మొదటివారం రిలే నిరాహార దీక్ష చేడతామని, అప్పటి స్పందన రాకపోతే ఆమరణ నిరాహార దీక్ష కూడా చేస్తామని, ఈ దీక్షకు అవసరమైతే మద్దతుగా కేటీఆర్, హరీష్ రావు, జగదీశ్వర్ రెడ్డిల మద్దతుతో నిరాహార దీక్ష చేస్తామన్నారు. కావున వెంటనే స్పందించి వారం రోజుల్లో న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. సామాన్యుల కోసం బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



యాద్రాద్రి భువనగిరి వార్త

# అంత్యక్రియలకు చేయూత

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని సుంకిశాల గ్రామానికి చెందిన ఈర్లపల్లి భిక్షపతి అనారోగ్యంతో మరణించారు. గురువారం మాజీ సర్పంచ్ పైళ్ల సంధ్యా రాణి – ఉపేందర్ రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, అంత్యక్రియ ఖర్చుల నిమిత్తం కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గూడూరు వెంకటరెడ్డి, కొండే కిష్టయ్య, మంగ జగన్(మాజీ సర్పంచ్), మంగ బాలయ్య, మంగ నర్సింహా, వేముల భిక్షపతి, ఎడవెల్లి బాలదరి, నర్సింహా, ఎల్లస్వామి, ఈర్లపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌ను సన్మానించిన డాక్టర్ వంగపల్లి

ఆలేరు ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా బండ్రు కోభారాణిని గురువారం హైదరాబాదులోని వారి కార్యాలయంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త భక్తి రత్న అవార్డు గ్రహీత డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉమ్మడి నల గొండ జిల్లా, ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన బండ్రు శోభారాణికు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ పదవి వరించడం నేను కూడా ఆలేరు వాస్తవ్యుడను కావడం చాలా సంతోషదాయకమని తెలిపారు.

# నేతలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

గుండాల ప్రభాతవార్త:

వెల్మజాల గ్రామ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సంగి బాలకొమురయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. అదేవిధంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నిమ్మల మాధవరెడ్డి బుధవారం పాముకాటు గురయ్యారు.. విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి గురువారం బాల కొమురయ్య, నిమ్మల మాధవ రెడ్డిలను వెల్మజాల గ్రామంలో పరామర్శించారు. వారి వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ.ఖలీల్, నాయకులు కోలుకొండ రాములు, బాలమల్లు, నాగరాజు, ఎల్లయ్య, పరుషరాములు, శ్రీశైలం, బాలనర్సయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్ధులకు బ్యాగులు, వాటర్ బాటిళ్లు పంపిణీ

### -పూర్వ విద్యార్ధి షేక్ బాషా విరాళంగా అందజేత




**నేరేడుచర్ల జూలై 11 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బెంగళూరుకు చెందిన న్యూక్లియ ఎడ్యుకేషనల్ అకాడమీ డైరెక్టర్, పాఠశాల పూర్వ విదా ్యర్థి షేక్ బాషా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిళ్లు, పెన్నులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్‌దిన్నె ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని బెంగళూరులో ఉన్నత విద్యా సంస్థలు స్థాపించి ఎందరో విద్యార్థినీ, విద్యార్థులను డాక్టర్లుగా, ఇంజనీర్లుగా తీర్చిదిద్దుతున్న షేక్ బాషాను ఆదర్శంగా తీసుకొని నేటి విద్యార్థులు బాగా చదవాలని,ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, ప్రభుత్వబళ్లలో ్ల చదివిన వారే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వల్లంశెట్ల లచ్చయ ్య, ఉపాధ్యాయులు టి.రాఘవరెడ్డి, ఎల్.గోపయ్య, కె.ఆర్.శ్యాంసుందర్‌రావు, కె.యాదయ్య, ఎస్.అనిల్‌కుమార్, కె.సైదులు, సిబ్బంది వి.నవీన్ కుమార్, ఎస్‌కె.బాబా, జె.నాగమణి, గ్రామ యువకులు వై.ప్రవీణ్‌కుమార్, ఎ.రమేష్, పి.రాంబాబు, పి.అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

### మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు



**నేరేడుచర్ల జూలై 11 ప్రభాతవార్త**

రైతులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని నేరేడుచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు అన్నారు. గురువారం నేరేడుచర్లలోమార్కెట్ కమిటి కార్యాలయంలో నూతనంగా ఏర్పాటైన మార్కెట ్ కమిటి మొట్ట మొదటి సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ మార్కెట్ కమిటి రైతులకు అందుబాటులో ఉంటూ కావలసిన వసతులను, సౌకర్యాలను కల్పించడానికి, సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. అనంతరం సమావేశంలో రైతు విశ్రాంతిభవనమును, గోదాం పునర్ నిర్మాణం, మార్కెట్ యార్డులో వాటర్ సరఫరా, చిల్లేపల్లి చెక్ పోస్టు నిర్మాణం తదితర పనులకు తీర్మానం చేశారు. నూతన మార్కెట్ కమిటి నియామకానికి సహకరించిన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి, నేరేడుచర్ల, పాలకీడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, డైరెక్టర్లు కొడాలి పట్టయ్య, యలంచెరువు బాల్‌రెడ్డి, షేక్ బాలసైదా, నల్లమల రాకేష్, మచ్చ శ్రీను, అనిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, అందె రామకృష్ణ, పడిగపాటి సైదిరెడ్డి, దండ సంజీవరెడ్డి, పొలిశెట్టి వినయ్‌కుమార్, గుమ్మడెల్లి సోమయ్య, మార్కెట్ కార్యదర్శి సనీ ్న, సూపర్‌వైజర్ డి.అనిల్, మార్కెట ్ కమిటి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటి చైర్మన్, వైస్ చైర్మన్‌లకు సన్మానం

**నేరేడుచర్ల జూలై 11 ప్రభాతవార్త**



నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటి నూతన చైర్మన్‌గా నియమితులైన బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు, వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డిలను గురువారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్య.కా.సంఘం సూర్యాపేట జిల్లా ప్రధానకార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు మాట్లాడుతూ నేరేడుచర్ల, పాలకవీడు పరిసర ప్రాంతాల్లోని రైతులకు సత్వర సేవలు అందించాలని, విత్తనాలు అందుబాటులో ఉంచాలని, మార్కెట్ ద్వారా రైతులు పండించిన పంటలు నేరుగా కొనుగోలు చేసి దళారీ వ్యవస్థను రూపుమాపే విధంగా కృషి చేయాలని, గతంలో నిర్వహించిన మాదిరిగా మార్కెట్ యార్డ్‌లో పశువుల, గొ ర్రెల, మేకల సంతను నిర్వహించాలని కోరారు. రైతాంగం పండించిన పంటలను సకాలంలో కొనుగోలు చేసి వారికి గిట్టుబాటు దర అందేలా చర్యలు చేపట్టాలని, గ్రామాల నుంచి మండలకేంద్రానికి రైతులు ధాన్యం సరఫరా చేసుకునే విధంగా లింక్ రోడ్లను నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం , మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, మండల ప్రధాన కార్యదరి ్శ ము త్యాల భాస్కర్, తిప్పన రాంరెడ్డి, గోరుగంతం శ్రీనివాస్, యర్రమాద శేఖర్, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలలతో పని చేపిస్తే చట్టరీత్యా చర్యలు

### - బాలల హక్కుల కమిటి ఎస్ఐ నరేష్

**నేరేడుచర్ల జూలై 11 ప్రభాతవార్త**

మైనర్ బాలలను కార్మికులుగా మార్చి పనిలో పెట్టుకుంటే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆపరేషన్ ముస్కాన్ కోదాడ సబ్ డివిజన్ ఎస్ఐ సిహెచ్.నరేష్ హె చ్చరించారు. గురువారం నేరేడుచర్ల పట్టణంలోని పలు దుకాణాలు, మెకానిక్ షెడ్లు, ఇటుక బట్టీల వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ నేరేడుచర్ల పట్టణంలో నేరేడుచర్ల పట్టణంలో తనిఖీలు నిర్వహించగా ముగ్గురు బాల కార్మికులు పట్టుబడినట్లు చెప్పారు. రాజు సిమెంట్, ఐరన్ దుకాణంలో 13 సంవత్సరాల 10 నెలల బాలుడు పని చేస్తున్నట్లుగా గుర్తించి దుకాణదారుడిపై కేసు నమోదు చేశామన్నారు. అలాగే కేదర్ ఆటో ఎలక్ట్రికల్ బ్యాటరీ వర్క్స్‌లో ట్రాక్టర్ నడుపుతున్న 17 సంవత్సరాల బాలుడిని గుర్తించి ఆ దుకాణాల యజమానులను, తల్లిదం డ్రులను సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాలల సంరక్షణ సమితి జిల్లా అధికారి ఎదుట హాజరు పరచనున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ అజయ్, కానిస్టేబుళ్లు వెంకన్న, సైదులు, పద్మలుపాల్గొన్నారు.



## హుజూర్ నగర్ వార్త

# ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

### - సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నియోజకవర్గ కన్వీనర్ వాస పల్లయ్య

**నేరేడుచర్ల జూలై 11 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ఎని ్నకల ముందు ఇచ్చిన ఆరు గా ్యరంటీలను అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నియోజకవర్గ కన్వీనర్ వాస పల్లయ్య అన్నారు. గురువారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెల్ల రేషన్‌కార్డు ఉన్నా లేకున్నా అర్హులైన ప్రతి ఒక ్కరికి ప్రభుత్వ పథకాలు అందేవిదంగా చూడాలన్నారు. మరోసారి ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరించాలని కోరారు. ఈ సమావేశంలో పివోడబ్లు మండల అధ్యక్షురాలు మరియమ్మ, సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్‌కార్యకర్తలు అంబటి భిక్షం, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలంతా మొక్కలు నాటాలి

**మేళ్లచెరువు జూలై 11 ప్రభాతవార్త**



మండలంలోని ఎర్రగట్టుతండాలో గురువారం వన మహోత్సవం కార్యక్రమంలో బాగంగా పెద్ద సంఖ్యలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ కార్యదర్శి లావుడ్య రవీంద్ర మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, శ్రద్ధగా పెంచాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ప్రజలంతా తమ తమ ఇండ్లల్లో, ఖాళీ స్థలాల్లో, ఇంటి ముందు పురవీధుల్లో తమ తమ వ్యవసాయ భూముల ఖాళీ స్థలాల్లో, అవకాశం ఉన ్న ప్రతిచోటా తప్పనిసరిగామొక్కలు నాటి భారీగా చెట్లను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పంచాయితీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా సాయినాధుని పల్లకీ సేవ ఉత్సవం

**మేళ్లచెరువు జూలై 11 ప్రభాతవార్త**

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీ సేవ ఉత్సవం, పంచామృత అభిషేకములు, ద త్తాత్రేయ స్వా మివారికి సహస్రనామ అర్చనలు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేంద్రశర్మ, అదిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ద్వారా దరఖాస్తుల స్వీకరణ

**కొండమల్లేపల్లి, జూలై 11 ప్రభాతవార్త:**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గల దోనియాల గ్రామపంచాయతీలో గురువారం నాడు ప్రజావాణి కార్యక్రమం పంచాయతీ సెక్రటరీ రావుల కోటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజావాణి వలన ప్రజలకు సమస ్యలు తీరుతాయని, ఆలాగే ప్రభుత్వం ఇచ్చే పథకాల గురించి కూడా ప్రజలు తెలుసుకునే విధంగా గ్రామపంచాయతీలోనే అన్ని సమస్యలు చెప్పుకునే విధంగా జరుగుతుందని తెలియజేవారు. తరువాత పాఠశాలను సందర్శించి శుభ్రంగా ఉంచుకుని పాఠశాల చుట్టూ మొక్కలు నాటాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వృదాప్య ఫించన్ సంబంధించిన దరఖాస్తు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్



ఎస్కె.అబ్బునిపాషా, స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీను, గోపాలమిత్ర భూతరాజు సైదులు, ఆంగన్‌వాడీ టీచర్ బుచ్చమ్మ, ఆశావర్కర్ మేదరి కాంతమ్మ, వివోఏ కె.కృష్ణకళ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జా కోరల్లో ప్రభుత్వ పాఠశాల

**మద్దిరాల, జూలై 11 ప్రభాతవార్త:**

వంద సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రైమరీ పాఠశాల, గ్రామపంచాయతీ భవనం కబ్జా చేసుకొని రైతుబంధు, బ్యాంకుల్లో రుణం పొందుతున్నారని మండల కాంగ్రెస్ సేవాదల్ అధ్యక్షులు వల్లపు రమేష్ యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ మద్దిరాల మండల కేంద్రంలో 345సర్వేనెంబర్‌లో తూడి నర్సింగరెడ్డి గత కొంతకాలం క్రితం సుమారు ఐదు ఎకరాల భూమి గ్రామ ప్రజల సౌకర్యార్థం బహుకరించారని, పది సంవత్సరాలు పరిపాలించిన బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వం పాఠశాలలు పట్టా చేసుకొని రైతుబంధు, రుణమాఫీ పొందడం దారుణం అన్నారు. అట్టి సొమ్మును రికవరీ చేయించి ప్రభుత్వానికి అప్పజెప్పాలని కోరారు. అదేవిధంగా తహసీల్దార్ సర్వే చేయించి వారి పాస్‌బుక్‌లను రద్దు చేయాలని, సంబంధిత అధికారిని



సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల గ్రామస్తులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ముట్టడిస్తామన్నారు. ఇటి ట విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. అనంతరం ఏఆర్ఐ వహీద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కసనబోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

**తిరుమలగిరి ప్రభాతవార్త:**



గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లాజర్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక హోదా కల్పించాలని, జీవో 51ని రద్దు చేయాలని, కార్మికుల మృతి చెందినట్లయితే వారికి రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బక్కయ్య, నాగయ్య, సైదులు, మహేష్, ఏసు, బద్రి కమాల్, శోభ తదితరులు పాల్గొన్నారు.

## ఎంహెచ్ఆర్‌డి స్కాలర్షిప్‌కు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

**తిరుమలగిరి ప్రభాతవార్త:**



మానవ వనరుల అభివృద్ధి శాఖ స్కాలర్ షిప్‌కు తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్ విద్యార్థినిలు ఇద్దరు ఎంపికైయ్యారని ప్రిన్సిపాల్ వేముల బాలరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలకు చెందిన చల్లా కళ్యాణి, కన్నెబోయిన మమతలు ఎంపికైయ్యారని, ఇంటర్ మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ స్కాలర్షిప్‌కు ఎంపిక చేస్తారని తెలిపారు. ఎంపికైన ప్రతి విద్యార్థికి రూ.7వేలు ఇస్తారని, వాటిని డిగ్రీలో ప్రతి ఏడాదికి రూ.10వేలు, పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో ప్రతీ ఏడాదికి రూ.20వేలు చొప్పున స్కాలర్షిప్‌గా అందజేస్తారని తెలిపారు. ఈ స్కాలర్షిప్ ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## అడ్డగూడూరులో ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**



ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా పట్టణ కేంద్రంలో గురువారం మండల వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. అధిక జనాభా దేశ ప్రగతికి అవరోధమని, దేశం అభివృద్ధి చెందాలన్నా కుటుంబం అభివృద్ధి చెందాలన్నా జనాభా నియంత్రణ ముఖ్యమని అన్నారు. అందులో భాగంగా అయిన వేసెక్టమీ, ట్యుబెక్టమీ గురించి వివరించారు. అధిక జనాభా పర్యావరణ వ్యవస్థకు మానవాళి పురోగతికి తీవ్ర ఇబ్బందులను కలిగిస్తుందని, అధిక జనాభా పెరుగుదల వలన కలిగిన నష్టాలపై అవగాహన పెంచుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసినప్పుడే గుర్తింపు

**మాడ్గులపల్లి ప్రభాతవార్త:**



ప్రభుత్వ ఉపాధ్యాయులు అంకితభావంతో కష్టపడి పనిచేసినప్పుడే గుర్తింపు లభిస్తుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పొనుగోటి చొక్కారావు అన్నారు. మండలంలోని కాల్వలపాలెం గ్రామంలోని మండల ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు గుంపవారం గ్రామ పుర ప్రముకులు ఆత్మీయ సన్మానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు వడ్డెగాని జానయ్య గౌడ్, గున్ రెడ్డి ప్రభాకర్ రెడ్డిలను శాలువా కప్పి సన్మానించారు. అనంతరం పొనుగోటి చొక్కరావు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి, విద్యార్థుల మనసులో చోటు సంపాదించినప్పుడే నిజమైన గుర్తింపు లభిస్తుందన్నారు. ఉపాధ్యాయులకు బదిలీ అనేది సర్వసాధారణమైనప్పటికీ ఎక్కడికి వెళ్ళినా విద్యార్థుల మనసు చూరగొనే విధంగా అంకితభావంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ విజిత వెంకన్న, చింతకాల సతీష్ యాదవ్, చిట్యాల సందీప్ కుమార్, నాంపల్లి జగన్ తదితరులు పాల్గొన్నారు..




**తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం**

## సత్యనారాయణ మరణం ఆర్యవైశ్య సంఘానికి తీరనిలోటు

**తుంగతుర్తి, జూలై 11 ప్రభాతవార్త:**



తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారి జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు గబ్బేట సత్యనారాయణ ప్రమాదవశాత్తు మరణించడం వ్యాపార రంగానికి, వైశ్య సంఘానికి తీరని లోటు అని ఆర్యవైశ్య సంఘం జిల్లా పొలిటికల్ చైర్మన్ మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం సత్యనారాయణ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మానవతా వాదిని కోల్పోయామన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి సమాజంలో గొప్పది

**కొండమల్లేపల్లి, జూలై 11 ప్రభాతవార్త:**



విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి సమాజంలో చాలా గొప్పదని మాజీ ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్ రెడ్డి అన్నారు. మ ండల కేంద్రంలోని బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దయానంద్ ఉద్యోగ విరమణ సందర్భంగా ఎంపీపీ ఆయనను పాఠశాలలో ఘనంగా సన్మానించారు. మెమోంటో, గిఫ్ట్‌లను అందజేసి దయానంద్‌కు ఉదో ్యగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు ఉద్యోగ విరమణ సందర్భంగా దయానంద్ మాట్లాడుతూ పాఠశాలలో విదా ్యర్థులు చదువుకోవడానికి హైమాస్ లైట్లు ఏర్పాటు చేయించి పదవ తరగతికి విద్యార్థులకు మంచి మార్కులు సాధించడానికి తోడ్పడిన మాజీ ఎంపీపీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ. 10 వేల ఆర్థిక సహాయం

**తిరుమలగిరి సాగర్, జూలై 11, ప్రభాతవార్త:**

తిరుమలగిరి సాగర్ మండల కేంద్రానికి చెందిన వన్నెకంటి ములసయ్య భార్య సరోజనమ్మ గురువారం అకాలంగా మృతి చెందడంతో అయన కుటుంబాన్ని పగడాల సైదులు పరామర్శించి రూ. 10 వేల అర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ మండలంలోని ఎవరైనా అపదలో ఉంటే వారికి తమవంతు సహాయం చేస్తానని పేర్కొన్నారు. ముసలయ్య కుటుంబాన్ని అన్ని విధాలుగా అదుకుంటామన్నారు. అదేవిధంగా గత కొద్ది రోజుల క్రితం మండల కేంద్రానికి చెందిప దాసరి ఇద్దయ్య తల్లి ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. పరామర్శించి రూ. 10 వేల అర్థిక సహాయం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా అనేక మందికి అర్థిక సహాయం చేస్తూ వస్తున్నట్లు అయన తెలిపారు. అన్వేష్, ఇరిగి రవి, గూడూరు వెంకటయ్య, శ్రీనివాస్, దాసరి మహేష్ తదితరులు ఉన్నారు.



## 500 మంది విద్యార్థులకు అన్నదానం చేసిన బుసిరెడ్డి పౌండేషన్

*హాలియా, ప్రభాతవార్త, జూలై 11:*



అనుముల మండలం పంగవానికుంట తండాలో ఏర్పాటు చేసిన గ్రంధాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన 500 మంది విద్యార్థులకు బుసిరెడ్డి పౌండేషన్ అధ్వర్యంలో బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా జేడీ లక్ష్మినారాయణ ప్రభుత్వ విద్యార్థులకు బ్యాగులు, నోట్ బుక్స్, ఉత్తమ ర్యాంకులు సాధించే విద్యార్థులకు అర్థిక సహాయం అందజేస్తున్న బుసిరెడ్డి పాండురంగారెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో బుసిరెడ్డి పౌండేషన్ సభ్యులు వంగాల భాస్కర్‌రెడ్డి, తేరా అఖల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధికార ప్రతినిధిగా పోతెం కరుణాకర్ నియామకం

*పెద్దఅడిశర్లపల్లి,జూలై11,(ప్రభాతవార్త:*



పిఏపల్లి మండలాన్నికి చెందిన పోతెం కరుణాకర్‌ను బిజెపి జిల్లా అధికార ప్రతినిధిగా నియామకం చేస్తూ నల్లగొండ జిల్లా అద్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి నియామక ఉత్తర్వులను జారీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నా నియామకనికి సహకరించిన రా ష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహరెడ్డికి, పోతేపాక సాంబయ్య, నక్క వెంకటేష్‌యాదవ్, కేతావత్ లాలునాయక్, ఏ.టి, కృష్ణకు ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన దన్యావాదాలు తెలిపారు.

## నందికొండ ప్రజలకు తాగునీటి కష్టాలు తీరేదెప్పుడో

*నాగార్జునసాగర్, జూలై 11, (ప్రభాతవార్త:*



బహులార్ధ ప్రంపంచ పర్యాటక కేంద్రంగా పేరుగాంచిన నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో ప్రజలకు తాగునీటి కష్టాలు తీరేదెప్పుడోనని ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం హిల్ కాలనీలో మంచినీటి సమస్యలు దశాబ్ధాలు గడుస్తున్నా నాగార్జునసాగర్ వాసులకు తాగునీటి కష్టాలు తీరడం లేదు. మన ప్రాంతంలో ఉన్న పలు కార్యాలయాలు ఇప్పటికే వేరే చోటికి తరలిపోయాయి. ఉపాధి అవకాశాలు, వ్యాపారాలు, మెరుగైన వైద్య సౌకర్యాలు లేక ప్రజలు వలసబాట పట్టారు. జనసంద్రంతో కళకళలాడే సాగర్ అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా చెప్పబడే సాగర్ కేంద్రంగానే మిగిలిపోయింది. తాగునీటి, విద్యుత్ సమస్యలు పదేపదే తలెత్తుతున్నాయని అ ప్రాంత ప్రజలు అవేదన చెందుతున్నారు. కొంత మంది వ్యక్తులు తాగునీరు లేక ట్యాంకర్ల ద్వారా తెచ్చుకుంటున్నారు. పురపాలక సంఘం అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, జిల్లా కలెక్టర్ ప్రజా సమస్యలను పరిష్కరిస్తారని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అది పులికాదు..అడవి పిల్లి

*చింతపల్లి,11జూలై,(ప్రభాతవార్త:*



మండలంలోని అనాజిపురం గ్రామ సమీపంలోని రహదారి పక్కన రెండు పులి పిల్లలు సంచరిస్తున్నాయని బుధవారం రాత్రి హోమంతాలపల్లికి చెందిన ఒక వ్యక్తి తన స్నేహితుడితో కలిసి రాత్రి ఇద్దంపల్లికి వెళుతుండగా, అనాజిపురం వాగు సమీపంలోని కోళ్ల ఫాం వద్ద రహదారి పక్కన పులి పిల్లలు కనపించాయని, వాటిని చరవాణిలో ఫోటోలు తీసి సామాజిక మాద్య మాలలో వైరల్ చేయగా, రాత్రి గ్రామస్తులు భయభ్రాంతులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఉదయ్‌కుమార్ గురువారం ఆ ప్రాంతాన్ని సందర్శించి అనాజిపురం సమీపంలో ఫారెస్ట్ లేకపోవడంతో పులులు సంచరించే అవకాశం లేదని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలు భయపడవద్దని అది చిరుత పులి కాదు, అడవి పిల్లి అని నిర్థారణ చేశారు.

## గోపాల్ మృతికి కాంగ్రెస్ నాయకుల నివాళి

*చిట్యాల రూరల్, జూలై 11, (ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఈరమల్ల గోపాల్ ఇటీవల అకాల మరణం చెందాడు. గురువారం మృతుడి కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదినకర్మకు ఆపార్టీ రాష్ట్ర నాయకుడు దైద రవీందర్ స్థానిక నాయకులతో కలిసి హాజరై గోపాల్ చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. మృతుడి కుమారుడు ఈరమల్ల దయాకర్‌ను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న గౌడ్, నాయకులు నాగంపల్లి కిశోర్ కుమార్, రుద్రారపు లక్ష్మయ్య, మామిడి నగేష్, చుక్కగణేష్, దేశపాక మధు, మామిడి స్వామి, కొండ శేఖర్, మహమ్మద్ ఉమర్, ఈరమల్ల బాలరాజు, అన్నెపు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## బిల్డర్ల సమస్యల పరిష్కారానికి కృషి

–ఘనంగా నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

*ప్రభాతవార్త, సూర్యాపేట:*



భానుపురి బిల్డర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం గౌరవ అధ్యక్షులుగా పంతంగి దశరధ, అధ్యక్షులుగా కాతోజు శంకర్, ఉపాధ్యక్షులు ముశం హరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ఎస్‌కె.అబ్దుల్ రహమాన్, సహాయ కార్య దర్శిగా నల్లగుంట్ల సాయి మేఘన మోహన్, కోశాధికారిగా ఓరుగంటి సంతోష్‌లు గురువారం స్థానిక త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బిల్డర్లు చాలా సమస్య లతో సతమతమవుతున్నారని, వారికి అండగా ఉంటూ వారి సమస్య లను పరిష్కార దిశగా కృషి చేస్తామని తెలిపారు. త్వరలో మళ్లీ ఓ సమావేశాన్ని నిర్వహించుకుని బిల్డర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిద్దామని వెల్లడించారు. అనంతరం వారిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిల్డర్లు పాల్గొన్నారు.

## ఇంటింటికి మొక్కల పంపిణీ

*నడిగూడెం ప్రభాతవార్త:*



వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన నడిగూడెంలో గురువారం ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. ఇళ్లలో పూల, పండ్ల మొక్కలను పెంచాలని అధికారులు సూచించారు. మండలంలోని వివిధ గ్రామాలలో అధికారులు ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు.

## కేఆర్ఆర్ కళాశాలకు స్వతంత్ర ప్రతిపత్తి హోదా

*కోదాడ ప్రభాతవార్త:*



స్తానిక కెఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు యుజిసి స్వతంత్ర ప్రతిపత్తి హోదా కల్పించిందని కళాశాల ప్రిన్సిపాల్ నాగు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. యూజీసీ నిబంధన ప్రకారం 24 25 విద్యా సంవత్సరం నుండి ఈ స్వయం ప్రతిపత్తి హోదా వరిస్తుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే గుర్తింపు కలిగిన కేఆర్ఆర్ కళాశాలకు స్వయం ప్రతిపత్తి హోదా రావడం ఆనందదాయకమన్నారు. ఈ కళాశాల నుండి చదువుకొని వెళ్లిపోయిన నాటి విద్యార్థుల నుండి నేటి విద్యార్థుల వరకు రాజకీయ నాయకులుగా ఉన్నత ఉద్యోగులుగా రాణించారన్నారు. ఈ హోదా లభించేందుకు కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపక బృందం కృషి ఎనలేనిది అన్నారు.

## వర్షాలు కురియాలని ప్రత్యేక పూజలు

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 11 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామంలో వర్షాలు కురియాలని గ్రామ దేవతలకు గురువారం మహిళలు ప్రత్యేక బిందెలతో జలాభిషేకాలు నిర్వహించారు. వర్షాలు లేక రైతులు ఇబ్బందులకు గురౌతున్నారని, సమృద్ధిగా వర్షాలు కురియాలని వేడుకున్నారు.

## న్యాయవాధులపై దాడికి నిరసనగా విధులను బహిష్కరించిన బార్ అసోసియేషన్

*చౌటుప్పల్, జూలై 11 ప్రభాతవార్త*



సిద్దిపేటలో న్యాయవాధి రవికుమార్‌పై ఎఎస్‌ఐ అకారణంగా దాడి చేయడం హేయమైన చర్య అని చౌటప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. న్యాయవాధి రవికుమర్‌పై దాడిని నిరసిస్తూ గురువారం కోర్టులో విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలిపారు. రవికుమార్‌పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, సహాయ కార్యదర్శి జిల్లా రమేష్, కోశాధికారి పి.మహిపాల్‌రెడ్డి, ప్రతినిధులు నరసింహా, అల్లి సా ్వతి, జక్కర్తి శేఖర్, శ్రీశైలం, బాల్యం వెంకటాచలపతి, తడక మోహన్, ఎలమోని శ్రీనివాస్, రాధా కృష్ణరావు, భిక్షమయ్య, బి.శ్రీకాంత్, ఎండి.ఖయ్యూం పాషా, సత్యనారాయణ, శ్రీకాంత్ తదితరులున్నారు.

# విద్య, వైద్య సౌకర్యాలను ఎలాంటి లోపం లేకుండా అందించాలి

**-జిల్లా కలెక్టర్ సీ.నారాయణరెడ్డి**





**ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ, జూలై 11 :** పేద ప్రజలకు అందించే విద్య, వైద్య సౌకర్యాలను ఎలాంటి లోపం లేకుండా అందించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ సీ.నారాయణరెడ్డి అన్నారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం కేంద్రంలోని ప్రాథమిక వైద్యఆరోగ్య కేంద్రాన్ని కస్తూరిభా బాలిక విద్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీలలోని రోగులతో మాట్లాడి అందుతున్న విద్య చికిత్సలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి వివరాలను, చిరునామా ఫోన్ నెబర్‌తో సహా రిజిష్టర్‌లో నమోదు చేయాలని, ల్యాబ్ రిపోర్టులను ఎప్పటికప్పుడే పేపెంట్‌కు పంపించాలని, జిల్లాలోని అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో రోగులకు పూర్తి వివరాలు, ఫోన్‌నెంబర్‌తో సహా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని వైద్యఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. అనధికారికంగా విధులకు గైర్హాజరైన ఫార్మసిస్టుపై చర్యలు తీసుకోవాలని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. సకాలంలో ల్యాబ్ రిపోర్టర్‌ను పంపించకపోవడంపై ల్యాబ్ టెక్నిషియన్‌పై సైతం ఆయన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. సమయానికి ఆసుపత్రికి రావాలని వైద్య సేవలందించాలని వైద్య సేవల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదిలోకి వెళ్ళి విద్యార్థులతో ముఖా ముఖి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇస్తున్న భోజనం, త్రాగునీరు, ఇతర సౌకర్యాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి మంచి స్థానాలను పొందాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు చేపట్టిన పాఠశాల పనులను పరిశీలించి త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మాడ్గులపల్లి మోడల్ స్కూల్ గర్ల్స్ హస్టల్‌ను తిప్పర్తి కేజీబీవీలో నిర్వహిస్తున్నందున వసతి ఇబ్బందిగా ఉదని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా, వసతి ఇబ్బందిని దృష్టిలో ఉంచుకుని వేములపల్లి మోడల్ స్కూల్ గర్ల్స్ హస్టల్‌కు మార్చాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖాధికారి భిక్షపతి, కేజీబీవీ ప్రిన్సిపల్, ఎంపీడీవో, తహసిల్దార్ తదితరులు ఉన్నారు.



## సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలి

**-జిల్లా ఎస్‌పీ శరత్ చంద్ర పవార్**

ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ, జూలై 11:



జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్‌పీ శరత్ చంద్ర పవార్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. అసాంఘిక కార్యక్రలాపాలు గంజాయి, జూదం, పీడీఎస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రిపీటెడ్‌గా ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్‌ను నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎస్బి డీఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, దేవరకొండ డిఎస్పీ గిరిబాబు, డిసి ఆర్బి ఎస్పీ సైదా, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు శిక్షణా కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ డీజీ (ట్రైనింగ్) అభిలాష బిస్త్

ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ, జూలై 11 :



నల్గొండ జిల్లా పోలీసు శిక్షణా కేంద్రంలో 9 నెలల శిక్షణ పొందుతున్న ట్రైనీ కానిస్టేబుళ్ళ శిక్షణా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్‌తో కలిసి ట్రైనింగ్ అడిషనల్ డీజీ అభిలాష బిస్త్ సందర్శించి శిక్షణా కేంద్రంలోని అభ్యర్థుల అవుట్‌డోర్, ఇండోర్ తరగతుల నిర్వహణ, కంప్యూటర్ లాబ్, గ్రంధాలయం, బ్యారెక్స్, భోజనశాల, మంచినీటి సౌకర్యం, విశ్రాంతి గదులు, విద్యుత్ సరఫరా, ఇతర మౌళిక సదుపాయాలను పరిశీలించారు. అనంతరం శిక్షణా పొందుతున్న ట్రైనీ కానిస్టేబుల్స్‌తో సమస్యల గురించి అడిగి తెలుసుకుని మాట్లాడుతూ .. తొమ్మిది నెలల పాటు కొనసాగే శిక్షణాలో ఇండోర్, ఔట్ డోర్ శిక్షకులు నేర్పే ప్రతి అంశాన్ని క్రమశిక్షణతో నేర్చుకుని పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ బేసిక్ ట్రైనింగ్‌లో నేర్చుకున్న ప్రతి అంశాలు మీ సర్వీసు మొత్తానికి దోహదపడుతుందని అన్నారు. ఈ 9 నెలల పాటు కొనసాగే ట్రైనింగ్ విజయవంతంగా పూర్తి చేసి ఫైనల్ పరీక్షలలో ఉత్తీర్ణత పొంది మీకు అప్పగించిన బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వర్తిస్తూ పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీటీసీ వైస్ ప్రిన్సిపల్ డీఎస్పీ విఠల్‌రెడ్డి, ఛీఫ్ డ్రిల్ ఇన్స్‌పెక్టర్ ఆర్ఐ హరిబాబు, ఎస్సైలు క్రాంతికుమార్, బాబు, శ్రీనివాస్, భారత్, ఆర్.ఎస్సై అఖిల్, ఇన్స్‌పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం ర్యాలీ

**-జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**





**ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ, జూలై 11:** ప్రపంచ జనాభా దినోత్సం సందర్భంగా గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ చౌరస్తా వద్ద నుండి డిఎంహెచ్ఓ కార్యాలయం వరకు ఏర్పాటు చేసిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అధిక జనాభా వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిఒ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, డిఎల్ఓ హరికృష్ణ, డిఐఓ పద్మ, ఎంసిహెచ్ ప్రోగ్రాం అధికారి అరుంధతి, పిఓడిటి గీతావాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పంట రుణాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**-స్వయం సహాయక సంఘాలకు 526 కోట్ల రుణాలు మంజూరు**

**-రుణ మంజూరులో బ్యాంకులు పోటీ పడాలి**

**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

ప్రభాతవార్త, సూర్యాపేట:

జిల్లాలో పంట రుణాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బ్యాంక్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎల్‌డిఎంసిహెచ్ బాపూజీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన డిసిసి, డిఎల్ఆర్‌సి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో స్వయం సహాయ సంఘాలకు ఇప్పటివరకు 526 కోట్లకుపైగా వారి ఆర్థిక స్వావలంబన దిశగా రుణాలు అందజేసి జిల్లాను ముందుంచాని తెలిపారు. బ్యాంకులు రుణాల మంజూరులో పోటీపడి అర్హులైన లబ్ధిదారులకు అందించినందుకు కలెక్టర్ ఈ సందర్భంగా ఎల్ఎడిఎంను, బ్యాంక్ అధికారులను అభినందించారు. ఈ సమావేశంలో వివిధ బ్యాంకుల ద్వారా అందించిన రుణాలపై బ్యాంక్ అధికారులతో సమీక్షించారు. అనంతరం 2024-25 సంవత్సరానికి వార్షిక ప్రణాళిక పుస్తకాన్ని ఎల్‌డిఎం బాపూజీ, జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆర్‌బిఐ ఎల్‌డిఓ సాయి తేజ, ఎస్‌బీఐ ఏజిఎం ఉపేందర్ భాస్కర్, నాబార్డ్ జిఎం సత్యనారాయణ, ఏపీజీవీబీ ఏజిఎం విజయ భాస్కర్, ఆర్డీఓ మధుసూదన్ రాజు, ఏడీఏ శ్రీధర్ రెడ్డి, జిఎం పరిశ్రమలు సీతారాం నాయక్, సంక్షేమ అధికారులు శంకర్, అనసూర్య, జగదీశ్వర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా దారులపై కఠిన చర్యలు

**-అన్ని వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ సిస్టం**

ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, షిఫ్టుల వారీగా విధులు కేటాయించి అక్రమ రవాణాలను అడ్డుకోవాలని కలెక్టరన తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ సమావేశ మందిరం నందు సాండ్ కోఆర్డినేషన్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. తుంగతుర్తి నియోజకవర్గంలోని జాజిరెడ్డిగూడెం నుండి ప్రాజెక్ట్ పనులకు ఇసుక రవాణా జరుగుతుందని, ఇక్కడి నుండి ఇసుక రవాణా తీసుకుని వెళ్తున్న వాహనాలన్నిటికీ జీపీఎస్ ట్యాగ్ ద్వారా పరిశీలించాలని టీజీఎండిసి అధికారులకు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత, ఆర్డిఓ వేణుమాధవ్, జాజిరెడ్డిగూడెం తహసిల్దార్ శ్రీనివాసరావు, టీజీఎండిసి ఎల్ఐసి మైపాల్ రెడ్డి, మైనింగ్ అధికారి విజయరామరాజు, ఇరిగేషన్ ఈఈ లక్ష్మారెడ్డి, చంద్రశేఖర్, గ్రౌండ్ వాటర్ డిడి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీటి సరఫరా తీరుపై అధికారులతో సమీక్ష

**ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి**

**మునుగోడు, 11జులై, ప్రభాతవార్త:** మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ డివిజన్ పరిధిలో ఉన్న చౌటుప్పల్, నారాయణపూర్ మండలాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరాపై మిషన్ భగీరథ అధికారులతో మునుగోడులోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రతి గ్రామంలో మిషన్ భగీరథ నీరు సరఫరాపై ఆరా తీశారు. మిషన్ భగీరథ నీటి సరఫరా ప్రతి ఇంటికి ఎంత పరిమాణంలో సరఫరా అవుతుంది, పాత ట్యాంకుల్లో బోరు వస్తుందా, మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నాయా అనే విషయాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ నీళ్లను ప్రతి ఇంటికి సరఫా చేస్తున్నామని అధికారులు తెలిపారు. వేసవిలో నీటి ఎద్దడి రాకుండా స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి నిరంతరాయంగా నీటి సరఫరా అందించామని అధికారులు ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ సమీక్షలో ఎమిషన్ భగీరథ అంతర్గత పనుల చౌటుప్పల్ డివిజన్ ఇంజనీర్ దీన్‌దయాల్‌రావు, నారాయణపూర్ ఏఈ అనూష, చౌటుప్పల్ ఏఈ మహేష్‌రెడ్డిలు పాల్గొన్నారు.